మదరాసు రేసులు
1947-48
డిసంబరు మీటింగు
24-12-47 తేది బుధవారము
కె. ఒ. గోల్డ్
మెమోరియల్ కప్

ఆంధ్రపత్రిక

The Andhra Patrika, Madras. } Regd No. M. 1118 Vol. 34 No. 242 TUESDAY 23rd DECEMBER 1947 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

అమ్మకము
అన్నిరకముల ఆయ్యామిసియంపాత్రలు. తేలికగాను, ఫిట్టింగు అండ్ పార్టు గ్యారంటీగాను తయారుచేసి అమ్మకమునకు సిద్ధంగా యున్నవి. ప్రత్యేక ఆర్డర్లకు సకాలములో సరుకు సప్లయిచేయుదుము.
అన్నిచోట్ల మంచి కమీషనుపై పనిచేయుటకు ఏజంట్లు కావలెను. వివరములకు:
శ్రీ సీతారామా అల్యూమినియం కంపెనీ, ఆకీడు, పశ్చిమ గోదావరి జిల్లా.

ఏప్రిల్ 1 నుంచీ భారతదేశసర్వసేనానిగా భారతీయుడి నియామకం

'ఈ 'క్రిస్టమస్' పండుగతో చైనా దేశంలో నవశకప్రారంభం'

నూత్న రాజ్యాంగవ్యవస్థప్రాధాన్యాన్ని వివరిస్తూ ప్రజలకు చాంగ్ కైషేక్ సందేశం

షాంగ్‌హై, డిసంబరు 21: 1947 క్రిస్టమస్‌లో నూత్న రాజ్యాంగ వ్యవస్థ అమలులోకి వస్తుంది; అందుచే యీ క్రిస్టమస్ చైనాలో నవశకోదయానికి నాందీ ప్రాయమని జనరలిస్మో చాంగ్ కైషేక్ షాంగ్‌హై క్రిస్టియన్ బ్రాడ్‌కాస్టింగ్ స్టేషన్‌నుంచి చైనా ప్రజానీకానికి క్రిస్టమస్ సందేశాన్నిచ్చాడు.

చైనా పునర్నిర్మాణమే మన చరమ లక్ష్యం. యీ లక్ష్యసాధనలో, నూత్న రాజ్యాంగాన్ని మనం అవలంబించడం తొలిమెట్టు మాత్రమే. కాని, యిది, 3 వేల సంవత్సరాల చైనాచరిత్రలో, భూస్వామిక పాలనకు, నిరంకుశత్వానికి చెందిన చిహ్నాలేవైనా ఉంటే వాటిని పూర్తిగా తుడిచిపెట్టే మహా తర సంఘటన.

ఆత్మవిశ్వాసంతో చైనా ప్రజానీకం అభ్యుదయ పథాన ముందు సాగిపోగలదని నా దృఢవిశ్వాసం. సౌభాగ్య వంతమైన మహత్తరమైన చైనాను సాధించుటకు, గమ్యస్థానాభిముఖంగా యింతవరకు సాగించిన ప్రయాణంపోను మిగతా ప్రయాణాన్నిగూడా చైనాప్రజలు పూర్తిచేయగలరని, నేను విశ్వసిస్తున్నాను.

క్రిస్టియన్ మతతత్వం ప్రాతిపదికగా, వ్యక్తిగౌరవాన్ని స్వాతంత్ర్యాన్ని సంరక్షిస్తానని యీ నూత్నరాజ్యాంగ వ్యవస్థ హామీ యిస్తున్నదని స్వేచ్ఛాప్రజల ఆశయాని కనుగుణంగానే యీ రాజ్యాంగం తయారుచేయబడిందని చాంగ్ కైషేక్ అన్నాడు.

ప్రపంచ యుద్ధంవల్ల, అంతర్యుద్ధంవల్ల మనం కడచిన కొన్ని సంవత్సరాలుగా చెప్పరాని కష్టాలను అనుభవించాము. మన ఉద్దేశ్యాలకు అపార్థాలు కల్పించి సాగింపబడే కృత్రిమ ప్రచారాన్ని నమ్మాము. స్వతంత్రచైనాను సర్వనాశనంచేయ సంకల్పించినద్రోహులను కమ్యూనిస్టుల ప్రభావంలో ప్రభుత్వము, ప్రభుత్వోద్యోగులు ఎలా అవమానానికి గురియౌతున్నది తెలుసును" అని చాంగ్ కైషేక్ అన్నాడు.

జనవరి 1 న జనరల్ లాక్‌హార్ట్ విరమిస్తాడని రక్షణశాఖామంత్రి ప్రకటన

సైన్యాన్నిజాతీయంచేయడంఏప్రిల్ నాటికి ఇంచుమించు పూర్తి అవుతుందని బలదేవ్‌సింగ్

ప్రధానసలహాదారుగా జనరల్ బూచర్ పనిచేస్తుంటాడట



న్యూఢిల్లీ, డిసెంబరు 22: 1948 ఏప్రిల్ నెలలో భారతసర్వసేనానిగా భారతీయుడినే నియమించడమవుతుందని రక్షణశాఖామంత్రి సర్దార్ బలదేవ్‌సింగ్‌గారు ఈ రోజు పత్రికావిలేఖరుల సమావేశంలో తెలియజేశారు.

ప్రస్తుతం సర్వసేనాధిపతిగా పనిచేస్తున్న జనరల్ రాబ్‌లాక్‌హార్ట్ అనారోగ్య కారణాలవల్ల 1948 జనవరి 1-వ తేదీనుంచి తన పదవినుంచి విరమిస్తున్నాడని కూడా రక్షణమంత్రి ప్రకటించాడు. జనరల్ లాక్‌హార్ట్ స్థానే లెఫ్టినెంట్ జనరల్ బూచర్ పనిచేస్తాడు. లెఫ్టినెంట్ జనరల్ బూచర్ ఇప్పుడు భారతసైన్యశాఖ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా పనిచేస్తున్నాడు.

1948 ఏప్రిల్ 1-వ తేదీనుంచీ బూచర్‌స్థానే భారతదేశ సర్వసేనాధిపతి పదవిని ఒక భారతీయుడు స్వీకరిస్తాడు. అప్పటినుంచీ దేశీయ సైనికశాఖకు చెందిన ఈ మహోన్నతమైన పదవిలో భారతీయుడే పనిచేయడం ప్రారంభిస్తాడన్నమాట.

1948 ఏప్రిల్ 1-వ తేదీ అనంతరం కూడా జనరల్ బూచర్ భారతసైన్యంలో ప్రధాన సలహాదారుగా వుంటాడనీ, అతడికి లెఫ్టినెంట్ జనరల్ డి. ఎన్. రస్సెల్, మేజర్ జనరల్ స్టేబుల్, ఓ. లింటెయిన్‌గారలు సలహాదార్లుగానూ, సహాయకులుగానూ వుంటారనీకూడా రక్షణశాఖా మంత్రి బలదేవ్‌సింగ్‌గారు అంటున్నారు.

రాయల్ ఇండియన్ నౌకాదళాధిపతి కమోడర్ రీయర్ అడ్మిరల్ జె.టి.ఎన్. హాల్, విమానదళాధిపతి ఏర్‌మార్షల్ సర్ థామస్ ఎల్మ్‌హర్స్ట్‌గారలు యథా

(2 వ పేజీ చూడుడు)

కాశ్మీర్‌లో తాత్కాలికమంత్రివర్గ స్థాపనకు ప్రయత్నాలు

భారతనాయకులతో షేక్ అబ్దుల్లా సంప్రతింపు

న్యూఢిల్లీ, డిసెంబరు 21: కాశ్మీర్ పరిపాలనమునకు అధిపతియైన షేక్ మహమ్మద్ అబ్దుల్లాగారును, ఆయనసహచరుడు గులామ్ మహమ్మద్ బక్షీగారును నేడు గాంధీ మహాత్ముని దర్శించిరి. కాశ్మీరు పరిస్థితులను గూర్చి వారు ఉపప్రధాని సర్దార్ పటేలుగారితోను, ఇతర మంత్రులతోను, ఉన్నత సైనికాధికారులతోను చర్చించిరి. ప్రధాని పండిత నెహ్రూగారి అతిథిగానున్న షేక్ అబ్దుల్లాగారు కాశ్మీరులో తాత్కాలిక ప్రభుత్వస్థాపనము విషయమై పండిత నెహ్రూ, సర్దార్ పటేలుగారలతో చర్చించిరని తెలియుచున్నది. ఇప్పుడు కాశ్మీరులో అవసర ప్రభుత్వ మేర్పడియున్నది. పరిస్థితులు పాటునకు వచ్చువరకు తాత్కాలిక ప్రభుత్వము నొకదాని నేర్పరుప ప్రయత్నములు జరుగుచున్నవి. (అ. ప్రె.)

విమానాశ్రయాల అభివృద్ధి

న్యూఢిల్లీ, డిసెంబరు 21: అచిరకాలంలోనే సర్వసౌకర్యాలుగలిగి విశాలమైన విమానాశ్రయాలు భారతదేశంలో యేర్పాటుకానున్నాయి. ఢిల్లీ, కలకత్తా బొంబాయి మద్రాసు, అలహాబాదు, గయా, లక్నో, నాగపూర్, అహమ్మదాబాద్ భూభళేశ్వర్, విశాఖపట్టణం మున్నగు నగరాలలో ఉన్న 12 పెద్ద విమానాశ్రయాలను, బాగా అభివృద్ధిపరచి, విదేశాలలోని విమానాశ్రయాలస్థాయికి తీసుకొని రావడానికి, 2 కోట్ల రూపాయలను వెచ్చించడానికి ఆర్థికస్థాయిసంఘం యిటీవల ఢిల్లీ సమావేశ సందర్భంలో అంగీకరించినది.

అల్పసంఖ్యాకుల హక్కుల ప్రణాళిక

ఉభయ అధినివేశ ప్రజావర్గాల కోరిక

కరాచీ, డిసెంబరు 21: పాకిస్థాన్ ఇండియా రాజ్యాంగపరిషత్తులలోని అల్పసంఖ్యాకవర్గాల నాయకులు సమావేశమై, అల్పసంఖ్యాకుల హక్కుల ప్రణాళిక ఒకదానిని రచించవలెననీ, ఈ ప్రణాళిక ఉభయ అధినివేశ ప్రభుత్వాలు అమలు జరుపవలెననీ కోరుతూ, పాకిస్థాన్ ఇండియా అల్పసంఖ్యాకవర్గాల ప్రతినిధి సంఘం నేటి సాయంత్రం ఒక తీర్మానం కావించింది.

చైనాలో అంతర్యుద్ధం

ప్రధాన నగరమైన ముక్డెన్‌కు తీవ్ర ప్రమాదం

షాంగ్‌హై, డిసెంబర్ 21 జీహోల్‌కు, లియానింగ్ రాష్ట్రానికి మధ్యనున్న సరిహద్దు సమీపంగా కడచిన 24 గంటలలోను మహా భయంకరమైన యుద్ధం జరుగుతున్నట్లు, చైనా మంచూరియాలో మధ్యమ ప్రధానమైన కీలకమార్గంకోసం జరిగే యీ యుద్ధంలో చాలాసైన్యాలు పాల్గొంటున్నట్లు తెలుస్తున్నది. ముక్డెన్‌కు దక్షిణంగాఉన్న రైల్వేజంక్షన్ షిబియో కడచిన 48 గంటలలోనూ మూడుసార్లు చేతులు మారిందట.

తూర్పు, పడమర, దక్షిణదిశలుగా ముక్డెన్‌నగరంపైకి చొచ్చుకొని వస్తున్న 3 లక్షల కమ్యూనిస్టు సైన్యాల పురోగమనాన్ని సకాలంలో అరికట్టక పోయినట్లయితే 48 గంటలలో ముక్డెన్‌నగరం కోసం యుద్ధం ప్రారంభంకానున్నదని, స్వతంత్ర చైనీస్ వార్తలు చెబుతున్నాయి. కమ్యూనిస్టుసైన్యంలో చాలా మంగోలియన్ కమ్యూనిస్టు సైన్యాలు గూడా ఉన్నాయట.

చైనాలో వివిధరంగాలలోను ప్రభుత్వం తరపున 2 సంవత్సరాలుగా అజేయంగా పోరాడుతున్న, పేలకుపేలు సుశిక్షిత మంగోలియన్ సైన్యాలు, యీ రోజున బయలుదేరి ముక్డెన్‌కు వస్తున్నాయి; యీ సైన్యాలు, కాలినడకను, విమానాలలోనూ రైళ్ళలోనూ, ప్రక్కన ఉన్న శీతోష్ణ రాష్ట్రంనుంచి ముక్డెన్‌కు చేరవేయబడుతున్నాయి. ఈ సైన్యాలు వెంటనే ముక్డెన్ నగర శివార్ల రక్షణకు నియోగింపబడవచ్చునని తెలుస్తున్నది.

విదేశాలతో ఇండియా విమానయాన ఒడంబడికలు

న్యూఢిల్లీ, డిసెంబరు 21: బ్రిటన్, చైనా, పాకిస్థాన్, ఈజిప్టు, ఇటలీ, స్విట్జర్లాండులతో భారత అధినివేశ ప్రభుత్వం విడివిడిగా విమానయాన ఒడంబడికలను చేసుకోడానికి ఆలోచిస్తున్నది. 1948 ప్రారంభంలో భారతప్రభుత్వ ప్రతినిధులు ఆయా దేశాలకు వెళ్లి సమాలోచనలు జరగవచ్చు. దేశంలో ప్రధానమైన రాజ్యాంతర మార్పులు ఏర్పడినందువల్ల జాప్య జరిగింపకాని, లేకపోతే, ఇంతవరకే ఈ ఒడంబడికలు చేసుకోడానికి రాయబారాలు సాగించి వుండవలసినది.

చైనాకు అమెరికా ఆర్థిక సహాయం

30 కోట్ల డాలర్లవరకూ ఇవ్వడానికి ట్రూమన్ ప్రభుత్వం ఆలోచన

వాషింగ్టన్, డిసెంబర్ 21: చైనాకు ఆర్థిక సహాయాన్నివ్వడానికి అమెరికా ప్రభుత్వ శాఖవారు తాత్కాలికంగా ఒక ప్లాను తయారు చేసినట్లు, బడ్జెట్ బ్యూరోతో సహా, ఆయా ప్రభుత్వశాఖలు యీ ప్లానును పరిశీలిస్తున్నట్లు, జనవరి 6 వ తేదీన ప్రారంభమయ్యే కాంగ్రెసు సమావేశానికి యిది నివేదింపబడనున్నట్లు, ప్రభుత్వ శాఖ వర్గాలద్వారా యివ్వాళ తెలియవచ్చింది.

ఈ లోగా చైనా సహాయార్థం 1కోటి 80 లక్షల డాలర్లు నాన్‌కింగ్ ప్రభుత్వానికి అందజేయబడ్డాయి. ఈ మొత్తం యుద్ధానంతర ప్రపంచ సముద్ధరణ సంఘ కార్యక్రమం క్రింద యిప్పుడు చైనాకు వెడుతున్న 2 కోట్ల 77 లక్షల కిమ్మతుగల వస్తుసహాయంకే అదనంగా యివ్వబడినది. వీటికితోడు ప్రపంచ సముద్ధరణ సంఘం

(2 వ పేజీ చూడుడు)

ఇద్దరు బ్రిటిష్‌మిలిటరీ ఉద్యోగుల ఉరి

లండన్, డిసెంబరు 22: పెరు సెలంలో ఒక బ్రిటిష్ లెఫ్టినెంటును, మరొక సార్జెంట్ మేజరును రహస్య దౌర్జన్యసంస్థ అయిన 'ఇర్గన్'కు చెందిన యూదులు ఉరితీసివేసినట్లు ఆసంస్థ ప్రకటన ఒకటి తెలియజేస్తున్నది. పదిహేడేళ్లు వయస్సుగల ఒక యూదు పిల్లకు ఈబ్రిటిష్ మిలిటరీఉద్యోగులు గతవారం మానభంగం చేశారట.

పశ్చిమజావాను చేలదీస్తున్నందుకు ఇండోనీసియా ప్రధాని ఆక్షేపణ

డచ్చివారి కుతంత్రాన్ని ఖండిస్తూ సామరస్య సాధనసంఘానికి షరీఫుద్దీన్ హెచ్చరిక

బటేవియా, డిసెంబరు 21: ఇండోనీసియానుంచి, పడమటిజావాను చీలదీస్తూ ప్రత్యేకప్రభుత్వాన్ని యేర్పాటు చేయడానికి డచ్చిప్రభుత్వంఅవలంబించిన చర్యకు అనుమతి తెలుపుతూ ఇండోనీసియా ప్రధాని షరీఫుద్దీన్ ఐక్యరాజ్యసమితి సామరస్య సాధనసంఘానికి హెచ్చరికచేసినట్లు, అధికారవర్గాలద్వారా యీ రోజు తెలియవచ్చింది. 'యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ ఇండోనీసియా' నిర్మాణానికి తోడ్పడవలసిందనుకూడా షరీఫుద్దీన్ (డచ్చి ప్రధాని) రిపబ్లిక్కులకు విజ్ఞప్తిచేయడం సామరస్య సాధనసంఘ ప్రయత్నాన్ని త్రోసివేయడమేనని షరీఫుద్దీన్ ఆక్షేపించాడట.

డచ్చి, ఇండోనీసియా ప్రభుత్వాల మధ్య యుద్ధవిరమణను పీలెనంతత్వరగా అమలు జరుపడానికి గాను ఐక్యరాజ్యసమితి సామరస్యసంఘం సూచించిన ప్రతిపాదనలను డచ్చిప్రతినిధివర్గం అంగీకరించినదనీ, నవంబరు 1-వ తేదీన ఏర్పడ్డ సామంతుల తీర్మానాన్ని అమలు జరుపడానికి ప్రాతిపదికగానే యీతీర్మానాలను డచ్చివారు అంగీకరించారని ఒక డచ్చిఉద్యోగి అన్నాడు.

మహారాష్ట్ర స్థాపన సమస్య

ఏకీకరణసభ కార్యవర్గ నిర్ణయం

పూనా, డిసెంబరు 21: మహారాష్ట్ర ఏకీకరణసభ కార్యవర్గం నిన్న పూనాలో సమావేశమై, భాషాప్రయుక్త రాష్ట్ర విభజనగురించి నెహ్రూ ఇటీవల లాహోరులో చేసిన ప్రకటనను శ్లాఘించింది.

తన ప్రకటనలో సత్వర మహారాష్ట్ర నిర్మాణానికి ఏ ప్రతిబంధకాలైతే ఉన్నవని నెహ్రూ పేర్కొన్నాడో వాటిని నెమ్మదినే పరిష్కరించి నూతనరాజ్యాంగంలో మహారాష్ట్రాన్ని ఒక ప్రత్యేక రాష్ట్రంగా పొందుపరచడానికి అవకాశం కల్పించాలని కమిటీవారు అభిప్రాయపడ్డారు; ఈ ప్రతిబంధకాలను పరిశీలించి పరిష్కరించడానికి కార్యవర్గంవారు ఒక కమిటీని ఏర్పాటు చేయవలసిందని తీర్మానించారు. కార్యవర్గ సమావేశానికి శంకర్‌రావ్ దేవ్ అధ్యక్షత వహించాడు.

యన్. జి. ఓల సమ్మె విరమణ

సమ్మెదారులపై చర్య తీసుకోవడం ఆలోచనలో ఉన్నట్లు ప్రధాని ప్రకటన

ప్రతీకారంజరిపే ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని సంఘకార్యవర్గ సూచన

చెన్నపురి, డిసెంబర్ 22: ప్రభుత్వ కార్యక్రమమునకు అంతరాయముకలిగించుటగాని, ప్రభుత్వ వ్యతిరేకులను సంతృప్తి పరచుటగాని, మా అభిమతము కాదు. మా కష్టములను పోగొట్టుకొనుటకై సాధ్యమైనంత వరకు శిష్టమార్గమునే అనుసరించితిమి. విధిలేక సమ్మెకు దిగవలసి వచ్చినది. యన్. జి. ఓలకు ప్రభుత్వమువల్ల సంపూర్ణ విశ్వాసము కలదు. ఈ సమ్మె ఒక కుటుంబ కలహము మాత్రమే. ప్రభుత్వమువారికి పగ తీర్చుకొనుఉద్దేశ్యము లేదని తెలియచేయబడినది. సమ్మెలో పాల్గొని సందులర్లై సస్పెండు చేయబడినవారు, నిర్బంధింపబడినవారు, తిరిగి వారి పనులలోనికి సక్రమముగా నానివ్వబడుదురనే ఆశించుచున్నాము.

ప్రస్తుతము యన్. జి. ఓల కష్టములను సానుభూతితో విచారించి, యన్. జి. ఓల సంఘ ప్రతినిధుల అభిప్రాయాలను కూడా విని, త్వరలో వారుచేయు మార్పులను ప్రకటింపనున్నారు. అందుచే 21-12-47 సాయంత్రం 6 గంటలతో సమ్మె అంతమయినది" అని యన్. జి. ఓల సంఘ ఉపకార్య

(2-వ పేజీ చూడుడు)

శ్రీమతి
టి. సూర్యకుమారి
పాటకచ్చేరీలు
(హైద్రాబాద్ ప్రజా స్వాతంత్ర్య సహాయార్థం)
ఆంధ్రదేశములో
ఈ క్రింది పట్టణములందు
శ్రీరామాటాకీస్ - బెజవాడ
27—12—47
సాయంత్రం 6 గం. నుంచి 8 వరకు

తెనాలి - సత్యనారాయణ టాకీస్
28—12—47 సాయంత్రం 3 గం. నుంచి 5 వరకు
గుంటూరు - రాధా పిక్చర్స్ సినిమా హాలు
29—12—47 సాయంత్రం 3 గంటలనుంచి 5 గంటలవరకు
హైద్రాబాదు స్టేటు కాంగ్రెసు, బెజవాడ కేంద్రము

స్టార్ రంగూన్ వజ్రములు
శ్రేష్ఠమైన అసలు బర్మా డైమండు స్టార్ - ఎక్స్ట్రా స్పెషల్ రకపు కమలములను తయారుచేయువారు.
ఏ. సుబ్బరాయులు శెట్టి,
షరాపు వ్యాపారులు,
తిరుచినాపల్లి.
ధరల వివరములకు వ్రాయుడు:—
V. P. ఆర్డరులు వెంటనే గమనించబడును.

గంటల పంచాంగం

నర్వజిత్ సం॥ మార్గశిర శు॥ దశమి 1947 నం॥ డిసెం॥ 23 మంగళవారం

మం॥ దశమి ప 12.47 అశ్వ రా 11.16 వర్జ్యం రా 7-13 ల 8-50 కు.

శు॥ ఏకాదశి డిసెం॥ 24 బుధవారం

యి॥ ఏకాదశి ప 11 58 తర రా 10.44 వర్జ్యం ప 8-39 ల 10-13 కు.

ఆంధ్రపత్రిక

నర్వజిత్ సం॥ మార్గశిర శు॥ దశమి మంగళవారము

స్వాతంత్ర్యము-ఇంగ్లీషు భాష

కేంద్ర విద్యాసలహా బోర్డు సూచనను పురస్కరించుకొని భారతప్రభుత్వము, పరిపూర్ణ శిక్షితులైన, ఉపాధ్యాయులను తయారుచేయుటకు, దేశ విద్యాసమస్యలను పరిష్కరించుటకు పరిశోధనచేయుటకు కేంద్ర విద్యాసంస్థను స్థాపించినది. గత శుక్రవారము నాడు మౌంటు బాటన్ సతి ప్రారంభోత్సవము జరిపినది. విద్యామంత్రి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ ఈ సంస్థ నిర్వహించవలసిన బాధ్యతలను విశదీకరించెను. ఆయన చెప్పినట్లు, స్వతంత్రభారతము, అన్నిరంగములందు అతివేగముగ పురోగమింపవలసియున్నది. జాతీయ జీవనములో విద్యకున్న ప్రాధాన్యము మరి ఏ ఇతర అంశమునకు లేదు. అందువల్ల ఈ సంస్థ ఆరంభము దేశీయులందరి హర్షమును మెప్పును పొందగలదు

అనలు విద్యావిధాన సంస్కరణ సమస్యలు ఉండగ, ముందు, దేశములోని నిరక్షరాస్యతానిర్మూలనము, ముందు ఎదుర్కొనవలసియున్నది. దీనికి శిక్షితులైన ఉపాధ్యాయులు అవసరము. వీరి లోపమే ప్రధానసమస్యగ నున్నదని మౌలానా ఆజాద్‌గారు చెప్పిరి. ఆరుఏండ్లనుండి పదకొండు ఏండ్లకు లోబడి పాఠశాలకు వెళ్లవలసిన పిల్లలు మూడు కోట్లున్నారనియు, వీరికి నూటికి ఒకఉపాధ్యాయునిచొప్పున లెక్కవేసినప్పటికి తొమ్మిదిలక్షలమంది ఉపాధ్యాయులు కావలెనని అంచనావేసిరి. కాని ఇంతమందిఅందుబాటులో లేరు. అలా అందుబాటులోకి వచ్చువరకు వేచియుండిన కాలము వృథాగా గడచిపోగలదు. అందువల్ల విద్యావంతులైన వారినందరిని ఉపాధ్యాయులుగ ఉపయోగించుటతప్ప గత్యంతరము లేదు. భారతప్రభుత్వము అదేవిధముగ నిర్ణయించుట వారిశీఘ్రతత్పరతకు నిదర్శనము. దీనితోపాటు ఉపాధ్యాయ శిక్షణా విధానమునుకూడ అతివేగముగ సాగింపదలచుట శ్లాఘనీయము.

విద్యావిధాన సంస్కరణకు విద్యాబోధకు అవసరము జరుపదలచిన భాషకు అపినాభావ సంబంధమున్నది. విదేశ పరిపాలన ఫలితముగా జాతీయభాషలు వెనుకబడి ఇంగ్లీషు అన్ని రంగములందు ప్రధానస్థానము నాక్రమించినది. అస్థితి క్రమముగ మారిపోయి, విద్యాసంస్థలందు మాతృభాషకు ప్రాధాన్యమివ్వవలెననీ, సర్వత్ర గుర్తింపుకలిగినది. కాని బ్రిటిషు పరిపాలనాధికారముతో, వెంటనే ఇంగ్లీషుకు సర్వవిధముల స్వస్తి చెప్పవలెనను ఆలజడికూడ బయలుదేరినది. అయితే ఈ విధముగ వాదించువారు, ఇంగ్లీషు పరిపాలనను ఇంగ్లీషుభాషను, వేరువేరుగ గమనించుట లేదు. బ్రిటిషు ఆధిపత్యములో ఇంగ్లీషుకు ప్రాధాన్యత వచ్చినమాట నిజము. కాని, వారి ఆధిపత్యము యెడల ఉన్న వైమనస్యమును ఆ భాషయెడ మాపనవసరము లేదు. మాతృభాషాభివృద్ధిని నిరోధించినది ఇంగ్లీషు ప్రభుత్వముగాని వారి భాష కాదు. మౌలానా అజాద్‌గారు మొన్న ఆదివారము, తాము పాట్నా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవము సందర్భమున ఇచ్చిన ఉపన్యాసమునందు ఈ అంశమును గురించి చర్చించిరి. జాతీయభాష ఒకటి ఇంగ్లీషుస్థాన మాక్రమించవలెనను ఆసక్తి ఎంత ఉన్నప్పటికీ, ఆ ఆసక్తిమూలమున త్వరపడి నిర్ణయమునకు వచ్చిన ప్రభుత్వ పరిపాలనా యంత్రము స్తంభించిపోగలదని ఇట్లు చెప్పిరి. "నేడు మన ప్రభుత్వరంగమందు, విద్యారంగమందు, ఇంగ్లీషు భాషకున్న స్థానము ముందుండదు. అయితే నూటయాభై సంవత్సరములుగా యున్న ఆ భాషను ఒక్కసారిగా, తొలగించిన, మన వ్యవహారములన్నీ తారుమారు కాగలవు" తమ అధికార గెజెటులను స్వభాషలందు మాత్రమే ప్రకటింపదలచిన రాష్ట్రప్రభుత్వములు శ్రీ అజాద్‌గారి మాటలను గమనించుచుండుగాక. ఇంగ్లీషుభాషకు స్వస్తిచెప్పదలచిన అది వ్యాపించిన రీతినే క్రమక్రమముగ అంతరింపవలెను గాని ఒక్కరోజున అంతరించవలెననుటలో అర్థములేదు. అది కాక నేడు తక్షణము ఇంగ్లీషుభాష స్థానము నాక్రమించగల జాతీయ భాష కూడ లేదు. అందువల్ల అజాద్‌గారు, రాబోయే అయిదుసంవత్సరములవరకు ఇంగ్లీషు తోబాటు, ఒక దేశీయ భాషను రాష్ట్ర కేంద్రప్రభుత్వములు వాడవలెనని, ఆరవసంవత్సరముమంది ఇంగ్లీషును పూర్తిగ విస్మరించవలెననిరి. విద్యాబోధ ప్రాంతీయ భాషలందు జరుగవలెనని, ఉన్నత విద్యలకుకూడ ప్రభుత్వ వ్యవహారములందువలెనే అయిదేండ్లయిన తరువాత ఇంగ్లీషు నందు బోధకూడదనిరి.

కాని అయిదుసంవత్సరముల కాల పరిమితి చాలుననునది సందేహము. అప్పటికి మాత్రము, ఇపుడు తాము లేదనిన జాతీయ భాషమాత్రము లభించగలదా? కేవలము ప్రభుత్వము నిర్ణయించినంతమాత్రమున, పరిస్థితులన్నీ అయిదేండ్లలోపునమారిపోజాలవు. విద్యాబోధనయందు ఆ పరిపాటిని తీసికొని రావచ్చును గాని, ఇతర రంగములందు అంత త్వరగ సాధ్యముకాదు. జాతీయ భాషకు స్థానమును, హిందూస్థానీ ఆక్రమించనున్నదని, ఆక్రమించవలెనని బాహాటముగ సర్వత్ర అంగీకరించిరి. కాని హిందూస్థానీ అనునది హిందీకాక హిందీ ఉర్దూల కలయిక. అందువల్ల దేవనాగరి లిపులను కూడ వాడవలెనను చున్నారు. అనలు దీని స్వరూపమేమిటన్నప్పటికీ, దీనిని ఒక లిపిని వాడిన అర్థమున్నది. ఉత్తర హిందూస్థానములో ఈ రెండు వ్యవస్థయందుండుట తప్ప వేరే సమంజసమైన కారణము అగుపడుటలేదు. ఉర్దూ ముస్లిము రాజధానులలో వ్యాప్తి చెందినది. ముస్లిము పాలకులు ఈ దేశములో స్థావరసంస్కరుచుకొనుటవల్ల వారిభాష జాతీయమైనదిగా పరిణమించినదని భావించుటకు అభ్యంతరము లేకపోయినా కనీసము ఇంగ్లీషు లిపిని ఉపయోగించుటకు అభ్యంతరముండకూడదు. హిందీ ఉర్దూలు మాతృభాషగా యున్నవారు ఎలాగూ ఆ రెండు లిపులను నేర్చుకొని తీరెదరు. అలాగే ఇతర ప్రాంతీయులు స్వభాషా లిపిని నేర్చుకొనెదరు. దేశమునకంతకు ఒక భాషతోబాటు ఒకే లిపి యున్న రాష్ట్రభాషలు పరస్పరము అభివృద్ధి చెందుటకు మరింత గతోడ్పడగలదు. పైన చెప్పినట్లు దేశభాషాభివృద్ధిని నిరోధించినది ఇంగ్లీషు పాలనగాని ఇంగ్లీషు భాషకాదు. లిపి మూలమున ప్రమాద మనలుండదు.

మద్రాస్ విశ్వవిద్యాలయం

యం. బి. బి. యస్. పరీక్ష ఫలితాలు

మద్రాసు విశ్వవిద్యాలయపు యం. బి; బి. యస్. పరీక్షాఫలితములు డిశంబర్ 1947.

పార్ట్ ఒకటి:—287 290 293 294 297 నుంచి 305 వరకు 307 నుంచి 310 వరకు 312 314 నుంచి 318 వరకు 323 నుంచి 334 వరకు 337 నుంచి 343 వరకు 345 నుంచి 347 వరకు 349 నుంచి 351 వరకు 353 నుంచి 358 వరకు 360 నుంచి 378 వరకు 380 నుంచి 384 వరకు 386 387 389 390 392 నుంచి 401 వరకు 403 నుంచి 419 వరకు 421 నుంచి 431 వరకు 433 434 435 నుంచి 444 వరకు 448 451 453 657 నుంచి 668 వరకు 670 671 672 673 674.

పార్ట్ రెండు-ఫస్టుక్లాస్:—455 629 636.

సెకండ్ క్లాస్:—454 456 457 460 463 466 469 471 నుంచి 473 వరకు 476 480 484 487 488 490 493 494 501 502 506 507 511 514 517 నుంచి 521 వరకు 523 524 528 530 532 533 538 541 543 545 546 548 550 552 554 555 559 561 563 566 నుంచి 568 వరకు 571 నుంచి 573 వరకు 581 నుంచి 583 వరకు 586 590 591 595 597 601 604 606 609 611 615 618 620 నుంచి 622 వరకు 627 632 639 641 నుంచి 643 వరకు, 647 651 652 655 676 నుంచి 681 వరకు 683 నుంచి 685 వరకు 687 691 నుంచి 694 వరకు.

322 593-ఎ, 604-ఎ, 628-ఎ, సంఖ్యల వారి ఫలితములు ఆపుచేయబడినవి.

రెండవ యం. బి; బి. యస్. పరీక్ష ఫలితములు

డిశంబర్ 1947 (కొత్త రెగ్యులేషన్ల క్రింద)

పార్ట్ ఒకటి: 695 697 698 700 701 703 704 706 నుంచి 708 వరకు 713 715 716 718 నుంచి 720 వరకు 723 నుంచి 728 వరకు 728 నుంచి 731 వరకు 734 నుంచి 737 వరకు 742 నుంచి 744 వరకు 747 నుంచి 758 వరకు 762 764 765 767 నుంచి 777 వరకు 779 నుంచి 783 వరకు 785 787 నుంచి 790 వరకు 792 నుంచి 803 వరకు 806 నుంచి 809 వరకు 811 నుంచి 813 వరకు 817 నుంచి 819 వరకు 821 1001 నుంచి 1008 వరకు 1010 నుంచి 1013 వరకు 1015 1017 నుంచి 1023 వరకు

రెండవ పార్ట్, ఫస్ట్ క్లాస్:- 948 మాత్రమే.

సెకండ్ క్లాస్:- 824 నుంచి 828 వరకు 833 నుంచి 837 వరకు 840 నుంచి 843 వరకు 849, 850, 852 నుంచి 857 వరకు 863, 865 నుంచి 867 వరకు 869, 873, 875, 877 నుంచి 889 వరకు 891 నుంచి 893 వరకు 895, 897 నుంచి 899 వరకు 901 నుంచి 909 వరకు 911 నుంచి 915 వరకు 917, 918, 922, 924 నుంచి 927 వరకు 929, 931, 932, 935, 939 నుంచి 944 వరకు 947, 949, 953, 956, 957, 961, 963, 964, 965, 967, 969, 970, 972, 974, 976, 977, 978, 979.

980, 981, 9841, 985, 987, 988, 991, 992, 994, 1023 నుంచి 1033 వరకు.

782, 982, 935-ఎ సంఖ్యలవారి ఫలితములు ఆపుచేయబడినవి.

(పాత రెగ్యులేషన్లు)

థర్డ్ పార్ట్-సెకండ్ క్లాస్:—991, 997, 998.

యన్. జి. ఓ. ల సమ్మె విరమణ

(1 వ పేజీ తరువాయి)

దర్శి శ్రీ అరులయ్య ప్రకటించుచున్నారు.

యన్. జి. ఓల రాయబార సంఘ సభ్యులయొక్క, శ్రీ జగదీశ అయ్యర్ యొక్క అనుమతిపై శ్రీయుతులు జడీ, అరులయ్య, పొన్నుస్వామిగారలు, శ్రీ కామరాజ నాడార్ గారితో సంప్రదించి, ఆపైన నిన్న మధ్యాహ్నము ప్రధానిని కలసికొనిరి. ప్రధానితో మాట్లాడిన అనంతరము, సమ్మె విరమింపవలసినదిగా ఎన్. జి. ఓల నందరనూ కోరుచూ, కార్యదర్శి శ్రీ అరులయ్యగారు ఒక ప్రకటనను చేసిరి.

ప్రతీకారవాంఛలేదని ప్రధాని చెప్పలేదు

శ్రీ అరులయ్యగారి ప్రకటనానంతరము తమిళనాడు కాంగ్రెస్‌కమిటీ కార్యాలయ కార్యదర్శి, తనకి ప్రకటన ఆశ్చర్యము కలిగించినదని ప్రకటించిరి. ప్రభుత్వమువారికి పగతీర్చుకొను ఉద్దేశ్యములేదని ప్రధాని చెప్పియుండలేదట. ప్రధాని "సానుభూతితో విచారించెదను." అని చెప్పెను. ప్రధానివద్ద జరిగినది యన్. జి. ఓల ప్రతినిధులు దేమరతుగా సమ్మె విరమించెదమని వ్రాసి ఇచ్చుట మాత్రమేనని తమిళనాడు కాంగ్రెస్ కార్యదర్శి వ్రాయుచున్నాడు.

చర్యనుగూర్చి ఆలోచిస్తున్నామని ప్రధాని ప్రకటన

చెన్నపట్నం, డిసెంబరు 22: ఎన్. జి. ఓ. ల సమ్మె విరమణనుగూర్చి, సమ్మె వివరము లింకను అధికారులనుండి తమకు పూర్తినివేదిక రాలేదనియు, మంత్రులు ఊరలేరనియు, నివేదికలు వచ్చువరకూ, మంత్రులు వచ్చువరకూ తేలదనియు తెలిపిరి.

నిర్బంధములో ఉంచబడినవారిని, వారి విడుదల, కార్యవర్గసభ్యులపై చర్య మున్నగునవి వారివారి అపరాధముల ననుసరించి ఉండునని తెలిపిరి.

ఎన్. జి. ఓ. ల సంఘము రికగ్నిషన్ విషయమై పునః ఆలోచించవలసి వచ్చినదనియు, సమ్మె చేయము అను హామీ ఇచ్చినపక్షమునసే ఒక సంఘముగా పని చేయుటకు ఏర్పాటు చేయబడుననియు, ప్రభుత్వఉద్యోగుల నిబంధనలు మార్చు విషయము ఆలోచించుమన్నామనిరి.

సమ్మెకాలమునకు ఉద్యోగుల జీతములు తగ్గింతురనియు, సమ్మెకాలమున చేర్చుకొనబడిన ఉద్యోగులకు, తాత్కాలిక ఉద్యోగులకన్న అధిక సానుభూతి చూపబడుననియు తెలియుచున్నది.

ఉద్యోగులపై చర్యనుగూర్చి ప్రధానిని అడుగగా ప్రభుత్వము కార్యవ్యాపారము పరిశీలనదనియు, అలవెన్సుల విషయము ఆలోచించి తేల్చుననియు తెలిపిరి.

ఆర్థికమంత్రి హెచ్చుధరల అలవెన్సు యెంత ఏవిధముగా ఇవ్వవలసినదియు మొన్నరాత్రి ప్రొద్దుపోవువరకూ అంకెలు గుణించుచుండెననియు, ప్రభుత్వమువారు ఇవ్వబోవు అధికధరల అలవెన్సు సిద్ధముగా ఉన్నదనియు, మంత్రులు ఒకసారి చర్చించుటమే తరువాయి అనియు తెలియుచున్నది.

డిసెంబరు 5 వ తేదీన లాంఛన సమ్మె జరిపిన వారికి ఒక గంటజీతముపట్టు విషయము గూడా ఆలోచించుచున్నారని తెలియుచున్నది.

ఉద్యోగులకు ఇన్ను ఇంటి అద్దె అలవెన్సు తీసివేసి, హెచ్చుధరల అలవెన్సు ఒకే మొత్తముగా ఇవ్వవచ్చునను సూచన గూడా ఉన్నది.

తదితర కార్మిక సంఘములకు, ప్రభుత్వ ఉద్యోగుల సంఘమునకు వ్యత్యాసము ఉంచవలెననియు, అట్టి అంతరమును ప్రభుత్వ ఉద్యోగులు గుర్తించవలెననియు, సమ్మెచేయు హక్కు ప్రభుత్వ ఉద్యోగులకు ఉండరాదనియు ప్రధాని తెలిపిరి.

జనవరి మొదటివారంలో ప్రభుత్వంవారిచ్చే హెచ్చుధరల సంగతి ప్రకటింపబడగలదని తెలుస్తోంది.

9 (ఏ) తరగతి గుమాస్తాలను చేర్చుకోలేదు

మదురాసు, డిశంబరు 22: యన్. జి. ఓ. ల సమ్మె విరమింపబడి పర్మనెంటు ఉద్యోగులందరూ అన్ని ఆఫీసులలో పనిలోకి చేరినప్పటికీ అధికారులిదివరకే సమ్మె సందర్భమున తొలగింపబడిన 9 (ఎ) తరగతి గుమాస్తాలనుమాత్రం పనిలో చేర్చుకోటానికి నిరాకరించిరి.

ఈనాళ్ ఉదయం 10-30 గంటలకే చిపాకులోని ఆఫీసులందు పనిచేసే యన్. జి. ఓ. లెల్లరూ ముందుగా సమావేశమై సమ్మెను విజయవంతముగా నిర్వహించినందుకు శ్రీ కే. జగదీశయ్యరుగారిని అభినందిస్తూ పుష్పమాలవేసి గౌరవించిరి.

యన్. జి. ఓలు ధైర్యముతో సమ్మెసాగించినందుకు శ్రీ జగదీశయ్యను, శ్రీ కేశవనాడార్‌గారు కృతజ్ఞతను తెలిపిరి. అట్లాగే హిందూ కేకలు వేస్తూ ఉద్యోగులు తమ తమ ఆఫీసులకు వెళ్ళిరి.

యన్. జి. ఓల సంఘాధ్యక్షుడు శ్రీ కే. జగదీశయ్యరును సస్పెన్షనులో ఉంచుతూ వచ్చే సంవత్సరం జూన్ మాసానికల్లా వీరి యివరకు జారీఅయిన ఉత్తరవు యింకా రద్దుకానందున ఆయన యీదినం కచ్చేరీకి హాజరుకాలేదు. అన్నికచ్చేరీలనుమ్మె విరమణ ఫలితం యీదినంనుండి తిరిగి మునుపటిలే పని ప్రారంభమై సాగుచున్నది.

చైనాకు అమెరికా ఆర్థిక సహాయం

(1-వ పేజీ తరువాయి)

వస్తురూపేణా ఇంకా కొంత సహాయాన్ని చైనా కిస్తున్నది.

ఈ విధంగా అమెరికా సహాయం వస్తురూపేణా వచ్చే ఫిబ్రవరిదాకా చైనాకు సరఫరా అవుతూనే ఉండాలి. ఇక్కడ యిప్పటికి తెలిసినదాన్ని బట్టి అమెరికా ప్రభుత్వ శాఖవారు తయారుచేసిన ప్లాను ప్రకారం 30 కోట్ల డాలర్ల ఆర్థిక సహాయం చైనాకు లభించగలదని, ఈ మొత్తం వచ్చే ఏప్రిల్ లగాయతు నెలకు 2 కోట్ల 70 లక్షల డాలర్ల చొప్పున చైనాకు అందచేయబడుతుందని తెలుస్తున్నది. చైనాకు అమెరికాసహాయం సాధ్యమైనంతవేగంగా ఉండాలని రిపబ్లికన్‌ల అభిప్రాయం. రిపబ్లికన్‌ల యీ గాఢ వాంఛ ఫలితంగా, ప్రభుత్వశాఖ ప్లాను వేగంగా ఆచరణలోకి రాగలదు. ఇటీవల జెడ్ మేయర్ చేసిన విజ్ఞప్తి దీనికి మరింత తోడ్పడింది.

అయితే యింత ఋణానికి అమెరికా విధించే షరతులు ఐరోపా దేశాల సహాయానికి విధించే షరతులకన్నా తీవ్రంగా ఉండగలవని అనుకొంటున్నారు. ఈ ఋణం ఎలా వినియోగింప బడుతున్నది, అమెరికా ఆర్థిక సహాయ పథకం ఆచరణలో యే విధంగా అభివృద్ధికి వస్తున్నది, తనిఖీచేసే అధికారం అమెరికాకు ఉంటుంది.

ప్రభుత్వ శాఖ వారిప్లాను ప్రకారం ఎంతవరకుఅమెరికా సైనికసహాయాన్ని—అథవా చేయవలసిన కొంతే—చైనాకు అందచేస్తుందో తెలియడములేదు. డబ్బు చెల్లించి ఆయుధాలు పట్టుకొని పోవలసిందిగా లోగడ చైనాపై అమెరికా విధించిన ఆంక్షతొలగింపబడింది. అయినా భారీయెత్తున అమెరికా ఆయుధాలను కొనుక్కోగలిగినంత డబ్బు చైనాకు లేనిమాట వాస్తవం. అందుచేత టర్కీ గ్రీసు దేశాలకు అమెరికా ఆర్థిక, సైనిక సహాయాన్ని వ్యవధానికై ట్రూమన్ ప్రతిపాదించిన సిద్ధాంతాన్ని తరచు ఉదహరిస్తూ, కమ్యూనిస్టులతో నాకింగ్ ప్రభుత్వం సాగించే పోరాటానికి తోడ్పడుతూ అమెరికా సత్వరసైనిక సహాయాన్ని చైనా కివ్వాలని రిపబ్లికన్లు గట్టిగా సూచిస్తున్నారు. తత్ఫలితంగా ప్రభుత్వ శాఖ వారి ప్లానుకొంచేం విస్తృత మయ్యే అవకాశం ఉంది ఐరోపాకు అమెరికా ప్రభుత్వశాఖ చేసే సహాయమేమిటి? చైనాకు యేల సహాయపడాలనుకొంటున్నదీ, యిదే 48 జనవరిలో ప్రారంభమయ్యే కాంగ్రెసు సమావేశమందు అమెరికా విదేశాంగ రాజనీతి చర్చ స్వభావమైయుండగలదనుట నిస్సంశయం.

రక్షణశాఖామంత్రిప్రకటన

(1-వ పేజీ తరువాయి)

స్థానాలలోనే పనిచేస్తుంటారు. వీరి స్థానే భారతీయులను నియమించడానికి ఇంకా తేదీని నిర్ణయించలేదు.

సర్దార్ బల్దేవ్‌సింగ్ ఇంకా ఇలా అన్నాడు: "1948 ఏప్రిల్ 1 వ తేదీ కల్లా మన సాయుధ సేనలను జాతీయంచెయ్యడం ఇంచుమించుగా పూర్తి అవుతుంది.

విదేశాలనుంచి కొంతమంది ప్రవీణులను, నిపుణులను అగత్యంగా తెప్పించుకోవలసి ఉన్నది. ఇంగ్లండులో సరియైన అర్హతలు యోగ్యతలు గల నిపుణులు లభించకపోయినట్లయితే, వారిస్థానే అమెరికన్‌లను తెప్పించుకోవానికి మేము సందేహించము.

శాంతికాలంలో భారతీయసేన బలగం ఎంత ఉండాలి అన్న విషయమై ఇంకా భారత ప్రభుత్వం ఒక నిర్ణయానికిరాలేదు.

ఇండియా ప్రభుత్వానికి అధికారం దఖలుపరచిన సంస్థానాలతో సైన్యం విషయంలో కేంద్ర ప్రభుత్వపు సంబంధ బాంధవ్యాలు ఇంకా కొంత కాలంపాటు యథాపూర్వంగానే ఉంటవి. పునర్నిర్మాణ పథకం ఆలోచనకు వచ్చినప్పుడు, సైన్యం విషయంలో ఇండియాకు, సంస్థానాలకూ ఉండవలసిన భవిష్యత్ సంబంధ బాంధవ్యాలగురించి మళ్లీ సంస్థానాలతో చర్చలుజరిపి ఒక అంతిమనిర్ణయం చేసుకోడం అవుతుంది.

నౌకాశ్రయాను అభివృద్ధిచేసి ఆధునిక పద్ధతులమీద సంఘటిత పరచడానికి ప్రభుత్వం పూనుకుపడుతున్నది. వెనక ఎన్నడూ మనకులేని కొత్తరకాల నౌకలు, క్రూయిజర్లు, డిస్ట్రాయర్లు సంపాదిస్తున్నాము. అనేక ఆధునిక వైద్యశిక్షణ కేంద్రాలను నెలకొల్పడానికి కూడా నిర్ణయించాము. బ్రిటన్‌వద్ద ఒక క్రూయిజరు, 8 డిస్ట్రాయర్లు భారత ప్రభుత్వానికి లభించినవి. రేపు మంగళవారంనాడు సుమారు 700 మంది నౌకాశ్రయ అధికారులు సాధారణ నావికులు, ఇంగ్లండులో ప్రత్యేక శిక్షణకై వెళ్లి రెండు ఓడలలో బయలుదేరి వస్తున్నారు. వచ్చే సంవత్సరం జూన్ మాసానికల్లా వీరి శిక్షణ పూర్తి అవుతుంది. అధికారులూ సాధారణ నావికులూ తక్కిన శిక్షణ కేంద్రాలను స్థాపించడంలో చాలా మనిలోగడదే చెప్పాడు; ఇందుకు వలయు ధనము ప్లానులు మంజూరుచేసి ఆమోదించడమైంది. సాధ్యమైనంత త్వరలో నిర్మాణానికి ఉపక్రమించడం అవుతుంది. దేశ విభజన ఫలితంగా, అనేక శిక్షణకేంద్రాలు పాకిస్తానుకు వెళ్లిపోయినవి. ఈ లోటును వెంటనే భర్తీ చేయడానికి ప్రభుత్వం సాధ్యమైనదంతా చేస్తున్నది.

శాంతికాలంలో ఇంతవరకు ఏ దేశపు సేనా పడని ప్రయాస, అనుభవించని కష్టనష్టాలు మన భారతీయ సేన గత 6 మాసాలలోనూ అనుభవించవలసివచ్చింది. దేశవిభజన నిర్ణయం ఫలితంగా భారతీయసేనను సమూలంగా చీల్చి పునర్నిర్మించవలసివచ్చింది. ప్రతి దళమునూ, ప్రతిపటాలమునూ, విచ్ఛేదంచేసి పునస్సంఘటిత పరచడంఅయింది. చివరకి రక్షణకేంద్రాలను కార్యాలయాలను కూడా భాగాలు పంచుకోవలసివచ్చింది. ఈపునర్నిర్మాణక్రమము తోడుగా, శరణార్థులను చేరవేయవలసిన భారం కూడా సైన్యంమీదనే పడ్డది.

ఈ గురుతరమైన కార్యభారాన్ని మన సేనలు సాహసంతోనూ సమర్థతతోనూ నిర్వహించినవి. మొత్తంమీద, ఇండియా నుంచి పశ్చిమ పాకిస్తాన్‌కు 50 లక్షలమంది ముస్లింలూ, పశ్చిమ పాకిస్తానునుంచి ఇండియాకు 40 లక్షల మంది ముస్లిమేతరులూ చేరవేయబడినారు. ప్రపంచ చరిత్రలో ఇదివరకెన్నడూ ఇంతటి బ్రహ్మాండమైన కార్యకలాపాన్ని ఏ దేశపుసేన యెదుర్కొని ఉండలేదని నేను చెప్పగలను."

కాందిశీకులను చేరవేయడం ఇంకా పూర్తికాకమునుపే కాశ్మీర్‌లో దండయాత్ర ప్రారంభం అయింది. అత్యంత స్వల్పవ్యవధిలో నిముషాలమీద కాశ్మీర్‌కు సేనలను ఉరికించవలసివచ్చింది. కాశ్మీర్ ప్రజలను దుండగులు సాగిస్తున్న క్రూరదాడుల బారినుండి సంరక్షించడంలో, మన సైన్యాలు అపార సాహస సామర్థ్యాలు ప్రదర్శించినవి.

ఇన్నికష్టాలలోనూ ఇంత ఒత్తిడిలోనూ కూడా భారత సేన నుంచి జాతీయమైనర్చే కార్యక్రమానికి విఘాతం కలగనివ్వలేదు. పైపెచ్చు ఈ కార్యక్రమం గత కొలది మాసాలలోనూ వెనకటికంటె రయంగా జరిగిపోయింది. ఇక అనతికాలంలోనే సాయుధ సేనలలోని ప్రధాన పదవులన్నీ భారతీయులు అప్పగింత పెట్టుకోడానికి అవకాశం లభిస్తుంది.

సైన్యాన్ని జాతీయంచేసే ప్రక్రియలో అనేకమందిని ఉన్నచోటునుంచి బదిలీ చేయడమూ, ఒక పటాలంనుంచి ఇంకో పటాలానికి ఆఫీసర్లను మార్పుచెయ్యడమూ, ఇంకా ఇలాంటిపను లనేకం నిర్వర్తించవలసి వస్తుంది. వీటికన్నిటికి కొంత వ్యవధికావాలి. అదీగాక ఈ బదిలీలవల్లను మార్పులవల్లనూ, సైన్యముయొక్క క్రమశిక్షణకుగాని దైనందిన కార్యనిర్వహణకుగాని ఎటువంటి భంగమూ ఆఘాతమూ కలుగకుండా చూసుకోవాలి. అందువల్లనే ఈ మార్పులన్నింటిని ఒక్కసారిగాచెయ్యకుండా కొన్ని మాసాలలో అంచెలమీద చేయవలసి వచ్చింది.

1948 జనవరి 1 తే నాటికి వివిధ దళాలలోనూ భారతీయోద్యోగులే వుంటారు. 1947 ఆగస్టు 15 తే పూర్వం భారత దేశం మొత్తంమీద 10,000 మంది బ్రిటిష్ ఉద్యోగులు మనసైన్యంలో వుండేవారు. ఆగస్టు 15 తే వీరి సంఖ్య ఇండియాలో దాదాపు 1200 కు తగ్గిపోయింది. 1948 జనవరి 1 తే తర్వాత మన ఇండియాలో మాత్రం వీరిసంఖ్య 300 కూడా వుండదేమొ.

1947 ఆగస్టు 15 న కవచశకటాల దళాలలో పూటికి 10 వంతులకు తక్కువగా భారతీయులు వుండేవారు.

1948 జనవరి 1 వ తేదీనాటికి పరిస్థితి పూర్తిగా మారిపోయి కమాండర్లలోను నూటికి 95 వంతులు భారతీయులే అవుతారు. ఇవి గూర్ఖాలనుకూడా చేర్చి నెబుతున్న అంకెలు. అప్పటికివుండేబ్రిటిషుఆఫీసర్లు రెజిమెంటల్ శిక్షణకేంద్రాలలోనే పనిచేస్తుంటారు. 1948 ఏప్రిల్ 1 వ తేదీ నాటికి లెఫ్టినెంట్ కర్నల్ పదవులన్నిటిలో సంపూర్తిగా భారతీయులే వుంటారు.

హైద్రాబాద్ సమస్య

భారతప్రభుత్వంతో మద్రాసు ప్రధాని ఉత్తర ప్రత్యుత్తరాలు

చెన్నపట్నం, డిసెంబర్ 22: హైదరాబాదు మద్రాసులకు ఉంచవలసిన సంబంధములగూర్చి మద్రాసు ప్రధాని, హైద్రాబాదు ప్రధానులు మధ్య యేర్పాటు చేయబడిన సమావేశం వాయిదాపడెను. మద్రాసు ప్రధాని ఈ సందర్భంలో భారత ప్రభుత్వప్రతినిధి ఏమో తెలుపవలసినదిగా జాబువ్రాసెను. అని యప్పటికూడా ఉభయ ప్రధానుల సమావేశం జరుగదని తెలుస్తోంది.

అభ్యుదయవర్గాల ఏకోన్ముఖ కృషి

అఖిలభారత కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమం

బొంబాయి, డిసెంబరు 21: దేశంలోని వివిధ వామపక్షులతోనూ కాంగ్రెసు ముస్లిం లీగు సంస్థలలోని అభ్యుదయవర్గాలతోనూ, కార్మికులయు, కర్షకులయు విద్యార్థులయు, మధ్యతరగతి ఉద్యోగులయు సంస్థలతోనూ కూడుకున్న ఒక నూతన ప్రజాస్వామ్య వ్యవస్థను సత్వరమే స్థాపించడముయొక్క ఆవశ్యకతను ఉద్ఘాటిస్తూ అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కార్యవర్గం (సెంట్రల్ కమిటీ) గతవారం బొంబాయిలో జరిగిన సమావేశమందు ఒక తీర్మానం చేసింది.

సంపూర్ణ స్వాతంత్ర్యము, ఇంగ్లండు అమెరికాల ధనికవాదంతో పోరాడుతున్న ప్రజాసత్తాక రాజ్యాలను కూడ గట్టుకొని వాటితో కలిసికట్టుగా పనిచేయడమూ, స్వయంనిర్ణయాధికార సూత్రాన్ని అమలుపరించి వాస్తవమైన ప్రజాస్వామిక రాజ్యాంగాన్ని రచించడమూ, నష్టపరిహారం ఇవ్వకుండా జమీందారీ భూస్వామి విధానాలను రద్దుచేయడమూ ప్రధాన పరిశ్రమలను ప్రభుత్వపరం చేయడమూ, కార్మికహక్కులను పొందుపరచే ఒకప్రణాళిక తయారుచేయడమూ, పరిపాలనా యంత్రంలో పేరుకొనిపోయిన మడ్డిని చెత్తను తుడిచివేసి పరిశుభ్రంచేయడమూ, ఈ నూతన ప్రజాసత్తాక వ్యవస్థయొక్క కార్యప్రణాళి అయివుండాలి. అని తీర్మానంలో తాము స్థాపించగోరుతున్న నూతన పక్షముయొక్క లక్ష్యములను సెంట్రల్ కమిటీ వారు నిర్వచించారు.

ఆర్థికంగానూ రాజకీయంగానూ కూడా ఇండియా పాకిస్తాన్లు ఆంగ్లో అమెరికన్ కూటమికి అనుబద్ధమైయున్నవనీ, ఉపసమితిస్థాపన విషయంలోనూ, కొరియానుంచి తక్షణమే విదేశసేనలను ఉపసంహరించవలెనన్న ప్రతిపాదన మీదనూ ఇండియా పాకిస్తాన్లు ప్రదర్శించిన వైఖరే వైదేశిక విధానంలో వాటి పరాధీనతను నిరూపిస్తున్నదనీ, ప్రపంచరాజకీయములలో ఏ పక్షంతోనూ చేరకుండా మధ్యేమార్గం అవలంబించాలని నెహ్రూ చేస్తున్న ప్రయత్నం ఆచరణసాధ్యం కాదనీ వారాతీర్మానంలో ప్రకటించారు.

బొంబైనగరంలో 29 తేదీన సమ్మె

అనవసరము, అనుచితము అని కార్మికశాఖ మంత్రి

బొంబాయి, డిసెంబరు 20: 'బొంబాయిలో 29 వ తేదీన సమ్మె జరుగునని ప్రకటన గావింపబడినది. ఇట్టి సమ్మె అనుచితము, అనవసరము' అని బొంబాయి కార్మికశాఖామంత్రి గుల్జారీలాల్ నందా గారు నేడొక దీర్ఘ ప్రకటనలో చెప్పుచున్నారు. 'నగరమునందు కార్మికోద్యమముతో సంబంధముకల వివిధ వర్గముల వారిని నేను కలిసికొనబోవుచున్నాను. ఇట్టి సమ్మె అవసరముకాదని వారిని నేను ఒప్పింపగలనని ఆశించుచున్నాను. పని వారు సమ్మె చేయరాదని, యజమానులు మిల్లులను మూసివేయరాదని ఢిల్లీ సభ తీర్మానించుటచే ఈసమ్మె దురూహ్యము' అని నందాగారనుచున్నారు.

పారిశ్రామిక కోర్టు కార్యపద్ధ

ధిక వర్షంవల్ల పంటనష్టం

ఒంగోలు తాలూకా

ఒంగోలు, డిసెంబరు 18: ఒంగోలు తాలూకా కాంగ్రెసు అగ్రనాయకుడు 'యం. చదుమూగారు యీ క్రిందివిధముగా యున్నారు.

ఒంగోలు తాలూకాలో యీనెల 13 మండియు విపరీతమైన వర్షము కురియుచున్నది. దుగ్గుబూరు ఫీర్కాకు, అమ్మనబ్రోలు ఫీర్కాకు పంటనష్టం చాలా కలిగినది. వరిగట్టెపైరు పంటకువచ్చినది. పొగలు నీటిలో మునిగిపోయెను. పేరుకెన్నో ముదుపుపైరు వర్షాభావంవల్లను లేతలు అధికవర్షములవల్ల నీటిలో మునిగినవల్లను ఒంగోలు రైతాంగానికి విపరీతమైన నష్టమే కల్గినది.

తెనాలి తాలూకా

తెనాలి, డిసెంబరు 18: ఈనెల 13 వ తేదీ మండి యిప్పటివరకు 10 దుక్కులు పడినది. పంట పనలమీదుగా నీరు పారుచున్నది. రాలిన గింజలు మొలకెత్తినవి. గడ్డియును ధాన్యమును పనికిరానిస్థితికి వచ్చినవి. విత్తునాటిన పొలాలు పాడైపోయినది. పశుగ్రాసంలేదు. డిసెంబరు మాసంలో యింతటివర్షం గత 50 సంవత్సరములలో యెప్పుడు కురియలేదు. కనుక ప్రభుత్వము వారు రైతులకు సహాయము చేయవలెను. అని గుంటూరుజిల్లా కాంగ్రెసు కమిటీ మెంబరు తమ్మా శేషిరెడ్డి మోదుకూరునుండి వ్రాయుచున్నారు.

బందరు తాలూకా

బందరు, డిసెంబరు 18: ఈనెల 14 తేదీ నుండి, 15 తేదీ సోమవారం కురిసిన వర్షం బందరుతాలూకాలో కైకలూరు తాలూకాలో దివితాలూకాలో జాస్తి నష్టమనియు కోసినపైరు కోయనిపైరు నీటిలో మునుగుటవల్ల వరిపంట నష్టమైనది. న్యాయప్రయాసలు పడి పండించి విత్తనాలు తెచ్చి జల్లితే జనము నష్టమైనది. మురుగునీరు పోవు వసతులులేని యీ పల్లపు గ్రామాలకే నష్టం కలిగినది. పైర్లు చెడినవన్నవల్ల మార్కెటులో అపరధాన్యాల ధరలు హెచ్చినవి.

రాజోలు తాలూకా

ఈనెల 13, 14 తేదీలలో కురిసిన వర్షం ఘనతరంగా రాజోలు తాలూకా పైర్లు పాడైనవి. చేలల్లోనీరు అడుసు మయంగా యున్నది. వరికుప్పలుకూడా మునిగియున్నవి.

సర్వసిద్ధి తాలూకా

కుండ విశ్వేశ్వరరాజుగారు లింగరాజు మండి యిట్లు వ్రాయుచున్నారు: ఆంధ్రజిల్లా సర్వసిద్ధి తాలూకా లింగపాలెం పెదపుప్పలం, రాయవరం గ్రామములలో ఈ నెల 13 తేదీ నుండి 15 తేదీవరకు కురిసిన వానవల్ల కోసిన వరిపైరు చాలా నష్టమైనది.

గుంటూరుజిల్లా పల్లపుభూముల నష్టం

గుడివాడి సీతారామశాస్త్రిగారి ప్రకటన

తెనాలి, డిసెంబరు 19: శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రిగారు యిటీవల కలకర్రంకలిగినటువంటి వర్షపు నీరు పల్లెతాలూకా గ్రామాలను సంపూర్ణంగా తెనాలికి విచ్చేసి ఈ క్రిందిరీతిగా ప్రకటించుచున్నారు.

గుంటూరుజిల్లాలోని పల్లపు తాలూకాలలో యిటీవలకురిసినవర్షములవల్ల వరిపంట చాలానష్టం కలిగినది. రెండవపైరుకు సరిపడు జనములవైరా విత్తులు వెళ్ళకలు పోసినవి. కాని కుళ్ళి పాడైపోయినవి. గడ్డి చీకిపోవుటవల్ల పశువులకు పనికిరాదు. పశువులకు సహాయం చేయవలసి యున్నది. న్యూ ఆఫీసర్లు పల్లికుపచర్కు ఆఫీసర్లు ప్రాంతాలకువచ్చి దర్శించవలెను. పొలాలలోని మురుగునీరు పోవుటకు కాల్వలద్వారా తగ్గించవలెను. ప్రయోగభూములనుండియైనను తాత్కాలికప్రయోగములు కాల్వలను త్రవ్వించవలెను. పశువులకు మేత కావలసిన జనుమువైరా విత్తనములను రైతులకు గవర్నమెంటు వారు ఉచితంగా సప్లయి చేయవలసియున్నది. మరికొంచెంసేపటికక్కడ కైనను ఇప్పించవలసియున్నది. ఆహారధాన్యాల కంట్రోల్సు జంటనే తొలగించవలెను.

ప్రభుత్వక్రర్తవ్యంగురించి రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శి ప్రకటన

బెజవాడ, డిసెంబరు 18 ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు ప్రధానకార్యదర్శి శ్రీ కంగుల పుల్లారెడ్డిగారు యీరోజున ప్రకటన విడుదల చేస్తూ:—

ఇటీవల సంభవించిన తుపాను, అధిక వర్షాలవల్ల కోసి సిద్ధముగావున్న వరిపంటలు మునిగినాయి. సగంగం పూర్తిఅయిన పనులు తడిసిపోయినాయి. అనేక కష్టనష్టాలుపడి మిగిల్చిన వ్యయప్రయాసలకు సరిఅయి బస్తా ఒకటికి రూ 150 నుండి రూ 300 వరకూ పెట్టికొని చల్లిన జనము సంపూర్ణముగా నాశనమయి పోయింది. ఘోరంగా పంటనాశనానికి సిద్ధముగా యున్న కందిపూత రాలిపోయింది. కొద్దిగోజులలో ఎరుపుకానున్న పొగతోటలు నిండానీరు పడి దెబ్బతిన్నాయి. అందువల్ల తిరిగి పొగనారు, జనపనిత్తనాలు సంపాదనకు రైతులు గూపాయలు మూటకట్టుకుని బయలుదేరుచున్నారు.

ఒక కృష్ణా జిల్లాలోనే మొత్తము సాగయ్యే 7 లక్షల ఎకరాల మాగాణి భూమిలో జనము వేయబడిన 350 వేల ఎకరాలలో జనము పూర్తిగా నాశనమయి రైతులకు రూ. 70 లక్షలు నష్టము సంభవించింది. ఇలాగే అన్ని జిల్లాల్లోనూ ఉంది. జనప విత్తల కంట్రోలు విషయములో ప్రభుత్వము అవలంబించిన లోపభూయిష్టమగు విధానమునకు ప్రకృతికూడా తోడయి రైతులపి విపరీతముగా నష్టపరిచింది. ఈ వర్షాలదెబ్బ మూలంగా యకరంకు రెండు మూడు బస్తాల వరిపంట తగ్గుతుందని అనుభవజ్ఞులయిన రైతులు చెప్పుచున్నారు. ఈ విధంగా ఒక కృష్ణా జిల్లాలోనే 15 లక్షల బస్తాల ధాన్యంపంట తగ్గుతుందని అంచనా వేస్తున్నారు. అపరే ఆహార కొరతగాయున్న పరిస్థితుల్లో యీ కరువు మరింత ప్రమాదానికి కారణమవుతున్నది.

దీనివల్ల ప్రభుత్వము కొంతగా నైన ధరలు పెంచిందిగదా అనే సంతోషంతో రైతులు పొంగేదానికి కూడా అవకాశం లేకుండా పోయింది. ఈ విధంగా నోటి దగ్గరకు వచ్చిన పంటలు పశువులకు ముఖ్యాధారం అయిన జనము పోవటము చూచి కన్నీరు కార్చనిరైతు లేడు.

ప్రభుత్వం యీ సమయంలో రైతులు నాయకుని సహాయపడక తప్పదు. ఈ విపరీతనష్టాన్ని దృష్టియం దుంచుకుని ప్రభుత్వం తమ ధరల విధానాన్ని పునరాలోచించి రైతుల నష్టమును పూడ్చుట కనుగుణ్యంగా ధరలు పెంచి అసలే కుంగిపోయిన యీ తుఫానువల్ల దెబ్బతిన్న రైతాంగమునకు సహాయ పడాలని కోరుచున్నాను.

ఈ సందర్భములో రైతులకు సంభవించిన నష్టమును గురించి స్వయంగా విచారణ చేసి ప్రభుత్వమునకు నివేదించడానికి ఒక విచారణ కమిటీని నియమించి, వారి సిఫార్సుల ననుసరించియైనా ప్రభుత్వం రైతులకు తోడ్పడవలసును. జనప విత్తనాల విషయంలో కంట్రోలును వెనువెంటనే రద్దుచెయ్యాలి. ఉద్యోగుల ద్వారా విత్తనములను రైతులకు సప్లయిచేయాలి.

గుడివాడ తాలూకా కవుతవరంలో మిడుతల దండు

కానూరు రామకృష్ణయ్యగారి ట్లు వ్రాయుచున్నారు. కృష్ణాజిల్లా గుడివాడ తాలూకా కవుతవరం గ్రామములో కోతకోసిన పైరు నీళ్లలో మునిగి మొక్కమొలచుచున్నది. ఈ ఒక్క గ్రామంలో ఈ సంవత్సరం 10 వేల బస్తాల ధాన్యము మిడుతలదండువలన నష్టపడినవి. మిడుతలదండులను ఆస్ట్రేలియా మొదలైన దేశాలలో చిన్న విమానాలలో మందుతెచ్చి చేలపై చల్లి మిడుతలను చంపివేయుచున్నారని వినుచున్నాము అట్టి ఏర్పాట్లు ప్రభుత్వమువారు ఇక్కడికూడా చేయించవలెను. ఈ మిడతలు చుట్టుప్రక్క గ్రామాలలోని పంటను కూడా నష్టపరచినవి. ఇవి లక్షోపలక్షలుగా చేలపైబడి పొట్టకర్రను తినివేయుచున్నవి.

యీనెల 14 తేదీని వచ్చిన తుపానుగాలి లక్షలకొలది రూపాయల వెలగల వరిపంటయున్న జనము, పిల్లపెసరయున్నూ నష్టమైనవి. పై విషయములను గమనించి ప్రతి రైతుకు ప్రభుత్వం పరిహారమిప్పించవలెను.

దివితాలూకా

కృష్ణాజిల్లా దివి తాలూకా యువజన కాంగ్రెసు కార్యదర్శి శ్రీ మాటి కోటేశ్వరరావుగారు ఇట్లు వ్రాయుచున్నారు. ఈ సంవత్సరము అధికవర్షంవల్ల కృష్ణాజిల్లాలో సగంపంట నష్టమైనది.

ఘంటూరు కృష్ణాజిల్లా కాంగ్రెసు సంఘాధ్యక్షుడు మాగంటి అంకినీడుగారిట్లు ప్రకటించుచున్నారు.

ఈనెల 14 తేదీ మొదలు ఇంతవరకు కురిసిన అధిక వర్షంవల్ల వరిపంట యీ జిల్లాలో పాడైపోయింది. ఇది కనివిని ఎరుంగని నష్టము. కోతకోసిన పనలన్నియు నీటిమునిగినవి. జనము దుర్కమైనటి సర్వనాశనమైంది. ఈ తరి గ్రామసీమలన్నింటికంటె కృష్ణాజిల్లా ఎక్కువగా నష్టపడింది. నీటిలో చిక్కిన ధాన్యమువకు మిల్లు యజమానులు తగిన ధరనీయక రైతులను యిబ్బందిపెట్టుట సంభవించవలదు. ఈ స్థితిలో రైతులు నిరుత్సాహపడి విత్తనములు సంగ్రహించువారు కాపాడవలసి యున్నది. పశువుల మీతకు ఊలవలు వగైరాలను తక్కువధరకు సంగ్రహించువారు సప్లయి చేయవలెను.

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ సహాయ కార్యదర్శి శ్రీ. వి. కృష్ణారావుగారిట్లు వ్రాయుచున్నారు.

వారంగోజులనాడు ప్రారంభమైన తుపానువల్ల కొన్ని ప్రాంతాలలో 10 రుక్కుల వర్షంకూడా కురిసింది. వరిపంట నూటికి 50 వంతులపైగా నష్టమైంది. కృష్ణా గుంటూరు జిల్లాలలోని దాదాపు 8 లక్షల యకరాలలోని వరిపైరు ఎక్కువగా నష్టమైంది. జనము విత్తనాలకు చాలా వెలయిచ్చి జల్లినారు. జల్లిన విత్తనమంతా వ్యర్థమైంది. తిరిగి విత్తనాలు కొని జల్లవలెనంటే బస్తా 1 కి రూ 400 యిచ్చినా జనము విత్తనాలు దొరకడం లేదు.

పంటనష్టాన్నిబట్టి మర్రాలు తగ్గించకపోతే కవులుదాట్లు బకాయాలుపడి యిట్లు వాటిని అమ్ముకోవలసివస్తుంది. ప్రభుత్వమువారు చేసెడి సహాయమును వెంటనే చేయవలెను.

మద్రాసు ఛేంబరు ఆఫ్ అగ్రికల్చరు కృష్ణాజిల్లా బ్రాంచి ప్రెసిడెంటు పడ్డికోనసాధ్రిగారును, రైతుసంఘ ఆర్గనైజరు గొల్లపూడి పూర్ణచంద్రరావుగారును ఉయ్యూరునుండి యిట్లు వ్రాయుచున్నారు.

వృద్ధులైన రైతులు కూడా తమ అనుభవంలో యింతే వర్షం ఎరుగమని అనుచున్నారు.

నీటతడిసిన పనలనుండి గింజలురాలి మొలకలెత్తినవి. నీరుపోని బాడవ పూర్తిగాను, మిగతా భూమికూడ చాలాభాగమున్నూ నష్టపడింది. రైతుకు పాగబడి ఖర్చులకుకూడా సరిపడే ధాన్యం దక్కదు. పశువులకు మేతకరువైనది, బస్తా 1 కి రూ 150/ రూ 200/ ధరపెట్టి జనము విత్తనాలు తెచ్చి చల్లినారు. అదంతా వ్యర్థమైంది కరువు అంటే ఎరుగని యీడెల్టా గ్రామాల వారు యీసంవత్సరం ఎలా గడుపనా అని దిగులుపడియున్నారు.

ఈనష్టమును గూర్చి మద్రాసుమంత్రులకు తంతివార్త విచ్చినా వారు కనబడుట లేదు. ఇతర అధికారులైనను వచ్చిచూడవచ్చాను. కాని వారుకూడా రావడంలేదు. కృష్ణాజిల్లానుంచి యితర స్థానాలకు పంపకుండా ఆపుచేసి దీనిని తరుసు జిల్లాగా ప్రకటించాలి. రెండవ పంటకు విత్తనములనాటి మితంగా సప్లయిచేసి రెండవ పంటకు శిస్తులేకుండా నీరు సప్లయి చేయాలి. శిస్తు రిమిషను యివ్వాలి. పశుగ్రాసాన్ని యితర ప్రాంతాలనుంచి తెప్పించి సప్లయి చేయవలెను.

దివితాలూకా పొలములలో కోతకోయబడిన వరిపైరు మీదుగా అడుగుమెత్తు నీరు ప్రవహించుచున్నది. ఈనెల 14 తేదీ వర్షం ఆరంభమైంది. ఇంకా తెరపి యివ్వలేదు. అని తేళ్ళపూరునుండి విన్నకోట పుండరీకాక్షుడుగారు వ్రాయుచున్నారు.

పశ్చిమ గోదావరిజిల్లా

నిడదవోలు, డిసెంబరు 19: మద్రాసు రాష్ట్ర శాసనసభ్యులైన శ్రీ గోట్టుముక్కల వేంకన్నగారు (ప. గోదావరి) యిట్లు తెలుపుచున్నారు: ఇటీవల వచ్చిన తుపాను వర్షంవల్ల కోతకోసిన వరిపైరు కుళ్ళి పాడైపోయినది. ఈరోజునుకూడా నన్నాపురం తాలూకాలోని అనేక గ్రామాదుల లోని భూములలో మోకాటిలో తు నీరు నిల్వ ఉన్నది. మురుగునీరు పోవుటకు సౌకర్యాలులేక పోవడంకూడా యీ నష్టము నకు కారణం. పశుగ్రాసంకూడా లేకుండా జనుమువైరా పైరు వ్యర్థమైనది. రైతులకు ప్రభుత్వం సహాయముచేయాలి. (స్వ. వి)

భట్టిప్రోలుడ్రైయిను పొంగినది

గుంటూరుజిల్లా రేపల్లె తాలూకాలో భట్టిప్రోలు డ్రైయిను పొంగినది. 16 దుక్కుల వాన కురిసింది. కావూరు, గూడవల్లి, చెరకుపల్లి మొదలైన ప్రాంతాలలో మురుగునీరు పోయే సౌకర్యంలేదు. కోతకోసినపైరు నీటిలో తడిసి మొక్కలు మొలుచుచున్నది. ప్రభుత్వమువారు యీ మురుగునీరు పోవుటకు తెంపారరీ మురుగు కాల్వలను శాంక్షనుచేసి పని ఉపక్రమించవలెను అని రేపల్లెతాలూకా కాంగ్రెసు సంఘ అధ్యక్షులు నాగళ్ల శివరామకృష్ణయ్యగారు రేపల్లెనుండి వ్రాయుచున్నారు.

కసగాల

ఈగ్రామ యువజన కాంగ్రెసు అధ్యక్షులు పొట్టి వెంకటసుబ్బారావుగుప్తగారిట్లు వ్రాయుచున్నారు. కోతకోసిన పైరు నీటిలో మునిగినది. ప్రభుత్వమువారు వెంటనే రక్షణ చేయించి రైతులకు తగు సహాయము చేయవలెను.

ఇచ్ఛాపురం తాలూకా

విశాఖజిల్లా ఇచ్ఛాపురం తాలూకాలో కాంగ్రెసుసంఘాధ్యక్షుడు బల్లెడ అప్పలస్వామిగారు 15, 16 తేదీలలో ఈసముద్రతీరప్రాంతం గుండా పర్యటనచేసి ఇట్లు వ్రాయుచున్నారు.

ఈ సముద్రతీరప్రాంతంలో కపాసుద్దీ నుంచి గొల్లగంటివరకుగల సుమారు 1,000 యకరాలు కోతకు సిద్ధంగా ఉన్నవి. కోసినపంట నీటిలో మునిగింది. వరులు (పసలు) నీటిలో తేలి కొట్టుకొనిపోవుచున్నవి. సగంపంట నష్టమయింది. స్థానికాధికారులు వెంటనే వచ్చి చూచి పరిస్థితులు తెలిసికోవలెను. నష్టపడిన రైతుకు వ్యవసాయ డిమాన్స్ట్రేటరుద్వారా విత్తనాలు సప్లయి చేయించవలెను. సముద్రతీరనగల గోణామరిగడ్డ పరిస్థితిస్థితిలో లేదు. వర్షపునీరు దానిద్వారా పోవుటకు ఏర్పాటు చేయకపోవుటవల్ల యీ ముంపు సంభవించి మునిగినది. ఈ గోణామరిగడ్డ స్కీమును ప్రభుత్వమువారు యీ సంవత్సరం ప్రారంభించవలెను.

రాష్ట్రాలకు అన్నదమ్ముల సామ్యం

గౌ॥ గాడ్గిలుగారి హితవు

మదరాసు, డిసెంబరు 22: "రాష్ట్రాలన్నీ సమిష్టికుటుంబంలో అన్నదమ్ముల వంటివి. ప్రతిరాష్ట్రం దాని వ్యవసాయ పారిశ్రామికసంపదకు తగినట్లుగ అభివృద్ధి చెందుటకు కేంద్రప్రభుత్వం సహాయం చేయుచున్నది" అని గౌ॥ ఎన్. వి. గాడ్గిలుగారు, ఇండియా ప్రభుత్వం వర్కుసు మంత్రి నిన్న సాయంకాలం ఆంధ్ర వాణిజ్యసంఘమువారు ఒసంగిన పన్నాన పత్రమునకు బదులుచెప్పుచు నుడివిరి. మంత్రులు భక్తవత్సలం, హెచ్. సీతారామరెడ్డి గార్లు సభకువచ్చిరి. శ్రీ గుంటూరు నరసింహారావుగారు, చేంబరు ఉపాధ్యక్షులు స్వాగతోపన్యాసమునందు, రామపాద సాగరం-తుంగభద్రప్రాజెక్టులు 5 సంవత్సరములలో ముగించాలని, యింకను ఆలస్యము చేయరాదని కేంద్రప్రభుత్వమువారిని కోరుచున్నారనియు, 11 ఆంధ్రజిల్లాలలో విద్యుచ్ఛక్తిలేక పరిశ్రమలు వెనుకబడినవనియు, ఆంధ్రజిల్లాల ప్రకృతిసంపద పర్యేచేయించుట అవసరమని, సూచించిరి.

శ్రీ గాడ్గిలుగారు ప్రత్యుత్తర మొసంగుచు, ఆంధ్రులు ప్రత్యేకరాష్ట్రంకొరకు ఆదుర్దాపడుచున్నారనియు, యించుమించు అదివాగ్దానం చేయబడిందనియు తెల్పుచు, విడుదలతరువాత వచ్చేసమస్యలను ఎదుర్కొనుట చాల కష్టమనిరి. "కనుక ఆంధ్రులు యిరుసుపొరుగు వారల మైత్రి పోగొట్టుకోనక చాల సౌమ్యదిగపోవలెనని నా సలహా ఇది నాస్వంతవ్యక్తిగతాభిప్రాయం.

"నరసింహారావుగారు సూచించినవన్నియు ఆంగ్లులు విడిచిపెడినాక పరిష్కరింపవలసిన సమస్యలు కనుక సమయానికి వేచియుండవలెను. కేంద్రప్రభుత్వం చేయవలిగినందంతయు చేయును. ఆంధ్రులను యితరులతో భిన్నంగా జూడదు."

టి. వి. ఎతిరాజులుచెట్టిగారు వందనము లర్పించుటతో సభముగిసెను.

ప్రాజెక్టుల నిర్మాణం

చెన్నపురి, డిశంబరు 22: ప్రాజెక్టుల నిర్మాణానికి పెట్టుబడిలోపం ఎన్నడూ అడ్డురాదనీ, యావద్భారత ఆర్థికాభివృద్ధి ప్రణాళికలో ఒకభాగంగా ఘాత్రమే వీనిని పరిగణించవలెననీ, భారతప్రభుత్వపు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి యన్. వి. గాడ్గిల్‌గారు నిన్న సాయంకాలం బాంక్వెటింగ్ హాలులో మద్రాసు శాసనసభ్యులు, ఇంజనీర్ల సభలో ఉపన్యసించుచూ చెప్పిరి. సభకు ప్రధాని రామస్వామి రెడ్డిగారు, మంత్రులు గోపాలరెడ్డి, సీతారామరెడ్డి, చంద్రమౌళి గార్లుకూడా హాజరైనారు.

భారతప్రభుత్వానికి అనుకూలమైన షరతులపై విదేశీ పెట్టుబడిదార్లు, విదేశీనిపుణుల సహాయం ప్రాజెక్టులనిమిత్తం ఏర్పాటు చేయబడుచున్నదనికూడా తెలిపిరి.

మొదట కొందరు శాసనసభ్యుల నివేదికలు మంత్రి గాడ్గిల్‌గారికి సమర్పించబడినవి. రాయలసీమ తరపున ఒ. పి. శేషారెడ్డి, హెచ్, లింగారెడ్డి యన్. యం. శాస్త్రి, యన్. రంగారెడ్డి, సి. యల్. నరసింహారెడ్డి, ఆర్. సూర్యనారాయణరావుగార్లు రాయలసీమలో బనిజ సంపదాభివృద్ధినిగురించి నివేదించిరి. ఉత్తర విశాఖ ఇరిగేషన్, గ్రామ్యాభివృద్ధి సంఘం తరపున శ్రీ జి. వి. రామమూర్తిగారు వంశధార, లాంగూల్య ప్రాజెక్టులనుగురించి నివేదించిరి.

నీలం సంజీవరెడ్డి, నివరి వెంకటసుబ్బయ్య, టి. వి. నారాయణరెడ్డి, ఎన్. శంకరరెడ్డి, యం. రంగారెడ్డి, కడప కోటిరెడ్డి గార్లు రాయలసీమ, ఆర్థికాభివృద్ధి నిధిని ప్రభుత్వం నిర్మించవలసిన నివేదించిరి. కృష్ణా-పెన్నా ప్రాజెక్టు గురించి వెన్నెల కంటి రాఘవయ్య, ఎన్. రంగారెడ్డి, ఎన్. శంకరరెడ్డి, ఏ. కామేశ్వరావుగార్లు నివేదించిరి.

నివేదికలకు సమాధాన మిచ్చుచూ గాడ్గిల్‌గారు "ఈ ప్రాజెక్టులు నిర్మించేటి సంగీకరించాను. ఇవి యావద్భారత దేశానికి చెందినవి," అని చెప్పిరి. వీనిని జాతీయ సంపదగా పరిగణించవలెననిరి. ఒకప్రాజెక్టును ఆరంభించినంతమాత్రానా మిగతావానిని అశ్రద్ధచేసినట్లు దిలచరాదనిరి.

ప్రాజెక్టులకు గల ముఖ్య ప్రతిబంధకాలను అనగా పెట్టుబడి, నిపుణులకొరతి-వీనిలగించుటకు ప్రభుత్వం యత్నిస్తున్నది. విదేశములనుంచి అట్టి సహాయాన్ని భారత ప్రభుత్వానికి అనుకూలమైన షరతులపై పొందుట ఏర్పాటుచేస్తున్నది. అంతర్జాతీయ ద్రవ్యనిధి, అంతర్జాతీయ వాణిజ్య సమావేశాలు ఇట్టి ఆర్థిక ప్రణాళికలలో అన్నిదేశాలకు సహాయపడ్డానికే ఏర్పడినవని గాడ్గిల్‌గారు చెప్పిరి.

నిజాం ప్రజాపోరాటానికి జన, ధన, సాధనసంపత్తి సహాయం

విరివిగా చేయాలని భారతప్రజలకు స్వామి రామానందతీర్థ విజ్ఞప్తి

బొంబాయి, డిసెంబరు 21: నిజాంప్రజా పోరాటంలో క్లిష్టతరఘట్టం ప్రారంభమవుతున్నదనీ, భారతదేశంలోని అన్ని రాష్ట్రాల, నగరాల ప్రజలూ, వర్తకశిఖామణులూ, వ్యాపారసంస్థలూ, ప్రజాసంస్థలూ, జన, ధన, సాధనసంపత్తి విరివిగాకూర్చి ఈ పోరాటవిజయానికి తోడ్పడాలనీ నిజాంసంస్థాన కాంగ్రెస్ అధ్యక్షుడు స్వామి రామానందతీర్థగారు విజ్ఞప్తి చేస్తున్నారు.

స్వామీజీ విజ్ఞప్తి ఈవిధంగా వుంది: నిజాం సంస్థానప్రజలూ, సంస్థానకాంగ్రెసూ అగ్నిపరీక్షలో వున్నారు. చుట్టుముట్టివున్న బలవత్తర ప్రజాస్వామ్య ప్రతికూలశక్తులను నిర్జించడానికి బ్రహ్మాండమైన పోరాటం సాగిస్తున్నారు. భారతదేశం జన, ధన, సాధనసంపత్తి రూపాన చేయగల యావత్ సహాయమూ ఈ పోరాటానికి అవసరం. మహత్తరసంస్థ భారతజాతీయకాంగ్రెస్ స్వాతంత్ర్యంకోసం జరిపిన మహోజ్వల పోరాటానికి చేసినమాదిరిగానే ఈ పోరాటానికి సహాయంచేయాలి.

ఈ అత్యావుసరసమయంలో నిజాం స్వాతంత్ర్యపోరాటానికి తగినంత ఆర్థిక సహాయం చేసేందుకు సర్వప్రయత్నాలూ జరగాలని నేను చెప్పనక్కరలేదు. అన్ని రాష్ట్రాల, నగరాలప్రజలూ, వర్తకశిఖామణులూ, వ్యాపారసంస్థలూ, ప్రజాసంస్థలూ మొదలైనవారంతా క్లిష్టతరఘట్టంలో ప్రవేశిస్తున్న ఈ పోరాటానికి విరివిగా విరాళాలివ్వాలని విన్నవిస్తున్నాను.

నిజాం సంస్థానంలో నగదు లావాదేవీలు

హోలీసెక్కాలోనే జరగాలని ఆర్డినెన్సు

హైదరాబాద్, డిసెంబరు 21: నిజాం సంస్థానంలో ఈనెల 22 నుంచీ జరిగేనగదు లావాదేవీలన్నీ హోలీ శిక్కాలోనే జరగాలనీ, "విదేశ శిక్కాల"లో జరగడం చట్టవిరుద్ధమనీ నిజాం ప్రభుత్వం నేడొక ఆర్డినెన్సు జారీచేసింది. ఇకమీదట సంస్థానంలో ఆస్తిపాస్తులు, వస్తువుల క్రయవిక్రయాలూ, లావాదేవీలూ, జీతభత్యాలూ సమస్తమూ హోలీశిక్కాలోనే జరగాలనీ ఇందుకు భిన్నంగా ప్రవర్తించేవారు నూరు రూపాయలు జరిమానాకుగానీ, ఒక మాసం విడిపైదుకుగానీ పాత్రులు. హోలీ శిక్కా రొక్కాన్నీ పుచ్చుకోనిరాకరించేవారుకూడా శిక్షకు పాత్రులు. విదేశ శిక్కాలతో మారకంచేటు సంస్థాన ప్రభుత్వం నిర్బంధిస్తుంది.

భారతదేశ శిక్కాలలో లావాదేవీలూ, వ్యవహారాలూ జరిపే సంస్థానంలోని బాంకుల విషయంలో ఆ వ్యవహారాలు ఈ ఆర్డినెన్సులోని మరతులకు భిన్నంగా ఉండినంత వరకూ ఏమీమార్పు వుండదు. (అ. ప్రె.)

పాపానాయుడు పేటఫిర్కా రైతు కాంగ్రెస్ మహాసభ

తిరుపతి, డిసెంబరు 19 కాళహస్తి తాలూకా పాపానాయుడు పేటఫిర్కా రైతుకాంగ్రెస్ మహాసభ శ్రీ ఎం. నారాస్వామి నాయుడుగారి అధ్యక్షతను నిన్న పెనగలం గ్రామంలో జరిగెను. ముందరి ఇనాందారీ గ్రామంలోని రైతులు యిచ్చవలసిన బాకీలను, రైతులమీద ఉన్న డిక్రీలను రద్దుచేయవలెననీ, వర్గాభేదములేకుండా లుపన్నమైనవికా బట్టి పూర్తి శిస్తు రిమిషన్ యిప్పించవలయుననీ తీర్మానించిరి. (స్వ. వి)

చికాకోల్ బోర్డు, మునిసిపల్ పాఠశాలల ఉపాధ్యాయుల సమావేశము

చికాకోల్, డిసెంబరు. 15. చికాకోల్ బోర్డు, మునిసిపల్ పాఠశాలల ఉపాధ్యాయులసమావేశము శ్రీ తిప్పాన అప్పలస్వామిగారి అధ్యక్షతను మన్నయిక్కడ జరిగెను. ద్వంద్వ యాజమాన్యముల కింద ఉన్నబోర్డు మునిసిపల్, మిషన్ ఎయిడెడ్ పాఠశాల. యాజమాన్యమును ప్రభుత్వమే వహించాలనీ, అట్లు ప్రభుత్వం యాజమాన్యము వహించునంతవరకు ఉపాధ్యాయులందరకు సవరణ వేతనములను యిప్పించవలెననీ తీర్మానించిరి.

ఏర్పాటు చేయకపోవుటవల్ల యీ ముంపు సంభవించి మునిగినది. ఈ గోణామరిగడ్డ స్కీమును ప్రభుత్వమువారు యీ సంవత్సరం ప్రారంభించవలెను.

దుండగీళ్ల పలాయన ప్రయత్నం

కాశ్మీర్ యుద్ధగతి

న్యూఢిల్లీ, డిసెంబరు 21: పూంచ్ ప్రాంతములో భారత సైనికులు శత్రువులు లక్ష్యములపై దాడిచేసి అనేకమందిని సాత మార్చిరని సేనాధిపతి రక్షణశాఖవారు ప్రకటించిరి.

పూంచ్, పూంచ్ ప్రాంతములలో మన సైనికులు గస్తీదర్యలు మాత్రము నిర్వర్తించిరి. దురాక్రమణదార్లు కొంత సైన్యముతో వచ్చి నౌషీరా-ఆఖ్‌నూరు రోడ్డుమీద మన సైనికదళముపై రైఫిల్సుతోను, ఆటోమాటిక్సుతోను దాడిగావించిరి. ఈ దాడిని మన సైనికులు తిరుగకొట్టిరి. భారత విమానములు శత్రుస్థావరములపై దాడిచేసినవి.

దుండగీళ్ల పలాయన యత్నం

రెయిసీజిల్లా రనోకీప్రాంతము నందలి దుండగీండ్రును, జమ్మూజిల్లా ఆఖ్‌నూర్ పైరుతిరునున్న కొండలయందలి దుండగీండ్రు దాదాపు 15 వందలమంది బింభకు,అక్కడ నుండి సరిహద్దు మీదుగా పాకిస్థానుకు తప్పించుకొని పారిపోవ గత 24 గంటలలో బ్రహ్మాండమైన ప్రయత్నము గావించుచున్నారు. నౌషీరా-జాంగర్ ప్రాంతము నందలి యితర శత్రుసుతాలు తప్పించుకొని పోవుటకు నౌషీరా-జాంగర్ రోడ్డును దాటవలసియుండుట చేతను, ఈ రోడ్డు మన సైనికుల వశమున నుండుటచేతను, మన సైనికులదృష్టి మరల్చుటకు నిరర్థకమగు దాడులు గావించుచున్నారు.

రెండు రోజుల క్రిందట జరిగిన మహాసరుప్రాంత యుద్ధము విషయమై లభ్యమైన వివరములను బట్టి, ఆ ప్రాంతమునందు కనబడిన రెండు ఆయుధశకటములు సరిహద్దు మీదుగా పాకిస్థాను తిరిగి వెళ్లెనని రూఢియైనది. జమ్మూ-పాకిస్థాను సరిహద్దు చాలా దగ్గరగా నున్న మహోరులో ఆయుధ శకటములు కనపడినందుకు యిచ్చట ఆశ్చర్యము వెలిబుచ్చుచున్నారు. ఆయుధశకటముల సెవ్వళు బహిరంగమార్కెట్లో కొన వీలు లేదని కాశ్మీరు పరిపాలక వర్గములవారు చెప్పుచున్నారు. సరిహద్దు మీదుగా వచ్చిన మరఫిరంగి సుండ్లు మహావర్ యుద్ధములో ఒక భారతసైనికుని చంపెను. ఈ ఫిరంగి సరిహద్దుదాటి వచ్చుటచే భారత సైనికులు ఆ ఫిరంగిని నాశముచేయుటకు తిరిగి కాల్చలేదు.

మహావరునుండి వెనుకకు పోవునపుడు శత్రువులు సుశిక్షితులగు సైనికులు ప్రదర్శించు నైపుణ్యమును ప్రదర్శించిరి.

39 మంది దుండగీండ్ర హతము

థాంపన్ ప్రాంతములో మన సైనికులు దృష్టి మరలించుటకు 400 మంది శత్రువులు రోడ్లుకు రాతిబండలు మున్నగువానిని అడ్డముగా పెట్టిరి. ఈ ఆటంకములను తీసివేయుటకు మన సైనికులు జెళ్లగా శత్రువులు మనవారితో యుద్ధము చేసిరి. ఈ యుద్ధములో 39 మంది దురాక్రమణదార్లు హతులైరి. 73 గురు గాయపడిరి. 300 మందితో కూడిన మరియొక శత్రుసుతా గ్రామములను యిష్టము వచ్చినట్లు దోచుచున్నారని, తిరుగుల చెట్టుచున్నారని తెలియుచున్నది. వివిధ రంగములలో శత్రువులు మనవారిపై అడపతడపదాడులు చేయుచున్నారు. ఈ దాడులను మన సైనికులు తిరుగగొట్టుచున్నారు. అ. ప్రె.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 22:

వేరుసెనగ: (181 పౌ 1-8 ఎక్సు కోస్టా గిడ్డంగులు) మెషిన్ (సీల్స్‌టాప్సు తోసహా) విన్‌టరు (పాతది)

"సమ్మరు" రెడి రు. 141-0-0.

వేరుసెనగనూనె: ఎక్సుపెల్లర్ (సీల్స్‌టాప్సుతో సహా)

బజారు "సమ్మర్" రు 290-0-0, 295-0-0

ఆమదం బజారుడెలివరి ఎక్సుపెల్లర్ ఇర్ ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది రు. 340-0-0, 345-0-0

కొబ్బరినూనె (89 పౌను గల డబ్బా) రు. 25-0-9,

బంగారు-వెండి వేలి మధ్యాహ్నం 1 గంటకు సరకు 1-8 ఎడ్వెడ్డు బొమ్మ వెల 68-8-0 పెట్లాబంగారు తులం 108-14-0 మూసబంగారు 102-0-0. నీమ వెండి తులం 100-8 (రెడి) 169-0-0 తులం వెండి 1-8 1-11-6.

నూలుధరలు

గిడ్డంగులవద్ద ధరలు- మద్రాసుమార్కెటు చిల్లర:

10½ గ

హిమాని
గ్లిసరైను సబ్బు
ప్రతిదినము స్నానము
సౌందర్య దోహదములలో
అగ్రగణ్యము.

హిమాని వర్క్సు * కలకత్తా

మద్రాసు రాజధానికి సోల్‌డిస్ట్రిబ్యూటరులు;
ఎం. కె. ఏ. అండ్ కంపెనీ,
23. నైనియప్పనాయకన్ వీధి. మద్రాసు.

ఈ రివాల్వరును గురించి వేరే చెప్పవలసిన దేమియులేదు. ఇది అసలు అమెరికన్ పిస్తోళ్ళతో సరిసాటిగా ఆడుగుల్ల ఆటోమాటిక్ రిపీటర్ దయలతో అమర్చబడియున్నది. ఇది భయంకరధ్వనిని, రవ్వలను వెదలించి, దొంగలను, మూకుడు మృగములను తరిమివేయును. పాటిలేని ఆత్మరక్షకసాధనము.
గుళ్లతో పెల నెం. 2222 రు. 6-8, నం 333, రు. 7-13-0, 4444 రు. 8-12-0 అదనపు గుళ్ల 4 డజన్లు రు. 5/- తోటలెట్టు రు. 5/- లూబ్రికేటింగు అయిల్‌బుడ్డి 1 కి రు. 1-4-0.
UNITED TRADERS,
P. B. No. 243 Cawnpore.

ముఖ్య ప్రకటన

బెంగాల్ నాగపూర్ అండ్ ఈస్టు ఇండియన్ రైల్వేస్

ఈ రైలు బార్జీలలో క్రిస్టమస్ సెలవుల కన్సెషన్‌లు యివ్వబడవు.
లీగల్ కమ్షియల్ మేనేజరు, ఇ. ఐ. రైల్వే.
కమర్షియల్ ట్రాఫిక్ మేనేజరు, బి. ఎన్. రైల్వే.

సింగర్ మిషను అమ్మకము

ఇందువల్ల తెలుపునది ఏమనగా 6-10-47 తేదిని సూరపరెడ్డి మాణిక్యం వద్ద గావరాడ లోటయ్య అనేవాని ఇ. ఏ నెంబరు 921721 సింగర్ మిషను - బుట్టలేని హెడ్డు, 150 రూపాయలకు తాకట్టు వుంచి కనిపించుటలేదు. కనుక యీరోజు లగాయతు 10 రోజులలో వచ్చి విడిపించని యెడల సదరు మిషను అమ్మివేసి మా బాకీ మొత్తములో జమకట్టుకోబడును.

సూరపురెడ్డి వెంకటనారాయణ,
రాజమహేంద్రవరము, 19-12-47.

టెండరు

మద్రాసు ప్రభుత్వము
ఎలక్ట్రిసిటీ డిపార్టుమెంటు

బెజవాడ, పవర్ హౌస్ ఎక్సటెన్షనుకు (బెజవాడ గైలస్టేషన్‌కు ½ మైలు మూరములో గలదు) పైప్ పునాదికట్టుటకు, గోడలు, బాయిలర్లు, మెషినులకు, R. C. C. స్ట్రాటింగు చేయుటకు ఈ క్రింది సంతకము దారకు 20-1-1948 మధ్యాహ్నం 3 గంటల లోగా చేరునటుల, సీలుచేయబడిన టెండరులు కోరబడినవి.

రు. 10 చెల్లించి, టెండరు సెట్లు ఈదిగువ ఆఫీసులనుండి బడయవచ్చును. (1) క్రింది సంతకముదారు, (2) సూపరింటెండింగ్ ఇంజనీరు, ఆంధ్ర పవర్ సిస్టమ్, బెజవాడ, (3) ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ట్రాన్సమిషన్ లైన్ కన్‌స్ట్రక్షన్ డివిజన్, ఏలూరు.

సూపరింటెండింగు ఇంజనీరు,
మాచ్‌ఖండ్ హైడ్రో ఎలక్ట్రిక్ స్కీమ్,
వాల్తేరు అప్లాండ్సు పోస్టు.
టెలిగ్రామ్:—
DUDUMENGER.

అశ్వగంధలేహ్యం (బంగారుచేర్చినది)
క్షయ. గుండెదడ. మేహము. నిస్సత్తువ. పాలు మూలికసర్వరోగములహరించిధాతువుపుష్టినిచ్చును. పౌను రు. 3/8/-లు.
ఏ. వి. ఆశ్రమం, చికాకోలు.

నిజాం సంస్థాన కాంగ్రెసు నిర్ణయం

విదర్భరాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షుని హర్షం

అకోలా, డిసెంబరు 18: విదర్భరాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు బ్రిజిలాల్ బియానీ (బీహారు స్వతంత్రబీరార్ కమిటీ అధ్యక్షులు కూడా) నిజాం ప్రజా ఉద్యమాన్ని బలపరుస్తూ ఈకింది ప్రకటన చేస్తున్నారు: సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వ స్థాపనకోసం నిజాం కాంగ్రెస్ ఉద్యమాన్ని తీవ్రతరంచేసి సాగించడానికి నిర్ణయించింది. ఈనిర్ణయాన్ని నేను హృదయపూర్వకంగా హర్షిస్తున్నాను. ప్రస్తుత పరిస్థితులలో సంస్థాన కాంగ్రెస్ అన్యమానాన్ని అవలంబించలేదు. హైదరాబాద్ సంస్థాన ప్రజలు సాహసోపేతంగా సాగించిన ఉద్యమ ప్రథమదశ కొంతవరకు ఫలప్రదమైంది. ఈ ఉద్యమం ఫలితంగానే రామానంద్ తీర్థగారి, నారి సహచరులలో కొందరినీ సంస్థాన ప్రభుత్వం విడుదల చేసింది. ఇండియా అధినివేశం చేసుకున్న యథాస్థితి ఒడంబడికకూడ కొన్ని నైతిక ఫలితాలను సమకూర్చినది. ఐతే సంస్థాన కాంగ్రెస్ లక్ష్యం ఇంకా సెరవేరలేదు. అందుచేత ప్రజా సమరాన్ని తీవ్రఇరం చేయడానికి నిర్ణయించారు. బీరార్ ప్రజల తరపున నేను ఈఉద్యమాన్ని సంపూర్ణంగా బలపరుస్తూ చేయగలిగిన సహాయంచేస్తాను. హైదరాబాద్ ప్రజలు ఘోర దురవస్థలను ఎదుర్కొంటున్నమాట నిజం. ఇంకా త్యాగాలు చేస్తేనేగాని అంతిమ విజయం చేకూరదు."

కృష్ణమాచారి జోషీ ప్రకటన

హుబ్లీ, డిసెంబరు 18: 'నిజాం ప్రజా పోరాటం ఊరికే కొనసాగడమే కాదు తీవ్రతరంగా కొనసాగుతుంది.' అని సంస్థాన కాంగ్రెసు కార్యాచరణసంఘసభ్యుడు శ్రీ కృష్ణమాచారి జోషీగారు అ. ప్రె. విలేకరితో మాట్లాడుతూ అన్నారు.

నిజాం ప్రభుత్వం ప్రస్తుతం అవలంబిస్తున్న విధానాన్నిపట్టి, సంస్థానం భారత సమాఖ్యలో చేరకమూ, బాధ్యతాయుత ప్రభుత్వము ఏర్పడకమూ జరిగేవరకూ కాంగ్రెసు ప్రారంభించిన పోరాటం తీవ్రతరంగా కొనసాగుతుందని స్వామి రామానంద తీర్థగారు విస్పష్టంచేశారు. ఇకపైన పోరాట కార్యక్రమం, కార్యాచరణసంఘం ఇటీవల బొంబాయిలో సమావేశమైఇచ్చిన ఆదేశాల ననుసరించివుంటుంది. సంస్థానంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం ప్రజలకి ప్రాతినిధ్యము వహించదు. దానికి ప్రజామోదంకూడా లేదు. కనుక కాంగ్రెసు దృక్పథం ఏవిధంగానూ మారదు. అని జోషీగారన్నారు.

రామాచారిగారి ఇంటిముందు విద్యార్థుల నిరసన ప్రదర్శనం

హైదరాబాదు, డిసెంబరు 18: నిజాం కొత్తప్రభుత్వంలో మంత్రిత్వం స్వీకరించిన జి. రామాచారిగారి ఇంటిముందు నేడు సుమారు 500 మంది విద్యార్థులు నిరసనప్రదర్శనం చేశారు. ఆయన వెంటనే మంత్రిత్వంనుంచి విరమించాలని కోరారు.

సంస్థానప్రజలకు సేవచేయాలనే ఉద్దేశంతో తాము వ్యక్తిగతంగా మంత్రిత్వం స్వీకరించినట్లు ఆయన విద్యార్థులకు చెప్పారు.

సంస్థాన కాంగ్రెసు స్థాపకులలో ఆయనొకరనీ, కనుక ఆయన ఈ మంత్రివర్గంలో చేరి కాంగ్రెసు ప్రతిష్ఠను బుగ్గిపాలు చేయడంకంటే రాజకీయాలనుంచి విరమిస్తే బాగుండెదనీ విద్యార్థులు విమర్శించారు.

దరిమిలాను అవిద్యార్థులు ఒకచోట సమావేశమై పై అభిప్రాయములు వెలిబుచ్చే తీర్మానం ఒకటి చేశారు. (అ. ప్రె.)

కాంగ్రెస్ ఉద్యమంవల్ల ప్రభుత్వాదాయ నష్టం

బొంబాయి, డిసెంబర్ 16: నిజాంసంస్థాన కాంగ్రెస్ స్థానిక కార్యాలయం వారు ఈ దిగువ ప్రకటనచేశారు: సంస్థాన కాంగ్రెస్ సాగించిన శాసనోల్లంఘనోద్యమం మూలంగా నిజాంప్రభుత్వం 8 కోట్ల రూపాయల ఆదాయం కోల్పోయినట్లు అంచనా వేయడమయింది. ఆ బ్యాంకీ, కరోడ్లకి సత్యాగ్రహాలవల్లనే ఈనష్టం కలిగింది.

రాజకీయపక్షాల ఐకమత్యావశ్యకత

'నిజాంసంస్థానం భారత సమాఖ్యలో చేరాలి. సంస్థానంలో బాధ్యతాయుత ప్రభుత్వం ఏర్పడాలి' అన్న లక్ష్యంతో నిజాం సంస్థానంలో జరుగుతున్న ప్రజాపోరాటాన్ని సంస్థానంలోని రాజకీయ పక్షాలన్నీ ఐకమత్యంతో నడపవలసిన ఆవశ్యకతను వివరిస్తూ తెలంగాణాంధ్ర సంస్థానాల సహాయకసంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ జయశ్రీ సూర్యప్రకాశరావుగారు ఇల్లా వ్రాస్తున్నారు:

1947 ఆగస్టు 7వ తేదీనుంచే నిజాం సంస్థానంలో ప్రజాస్వామ్యమైన ప్రజా ఉద్యమం జరుగుతున్నది. ప్రజాఉద్యమాన్ని భగ్నపరచి, ప్రజా ఆశయాలను భంగపుచ్చేందుకు నిజాంప్రభుత్వం ఎంత క్రూరకర్కశ విధానం అవలంబించిందో తెలిసినదే. ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు.

ఈఉద్యమంలో సంస్థానకాంగ్రెస్‌తో పాటు నిజామాంధ్ర మహాసభ, కమ్యూనిస్టు పార్టీ, హైదరాబాద్ స్టేట్ యూనియన్ కాంగ్రెస్‌కూడా పాల్గొంటున్నాయి. ఈ పక్షాలన్నిటికీ ప్రధానలక్ష్యం ఒకటే. అవలంబించే విధానం కూడా ఒకటే. కాని ఈ పక్షాలన్నీ ఐకమత్యంతో పోరాటం నిర్వహించడంలేదు. ఇందువల్ల ప్రజలకు నష్టం, ప్రభుత్వానికి లాభం కలుగుతున్నది. అన్నిపక్షాలూ ఏకోన్ముఖంగా పనిచేస్తే నిజాం నిరంకుశత్వాన్ని కొద్ది కాలంలో అంతరింపచేయవచ్చు. ఐక్య పోరాటానికి సంస్థాన కాంగ్రెసే విముఖత చూపుతున్నది. ఇది విచారకరం.

విపరీత పరిస్థితులేర్పడినప్పుడు విదేశాలలో కూడా విభిన్న దృక్పథాలుకల వివిధ పక్షాలవారు కలిసి కట్టుగా కార్యక్రమం కొనసాగించారు. జర్మనీపై సోవియట్ యూనియన్, యునైటెడ్ స్టేట్సు, యునైటెడ్ కింగ్డం కలిసి యుద్ధంచేశాయి. నేడు జోడూపారు, సంస్థానంలో కూడా అన్ని పక్షాలూ ఐకమత్యంతో ప్రజాపోరాటం నిర్వహిస్తున్నాయి. నిజాం నాయకులు ఈ రాజనీతిని అనుసరించాలని కోరుతున్నాను.

ఈవిధంగానే నిజాం ప్రజానమరానికి సహాయం చేసేందుకు ఏర్పడిన సంఘాలు కూడా విడివిడిగా పనిచేస్తున్నాయి. ఇది కూడా మంచిదికాదు. సహాయ కార్యక్రమం కూడా ఏకోన్ముఖంగా జరిగేటందుకు తోడ్పడవలసినదని ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెస్ సంఘంవారిని అర్థిస్తున్నాను. ఐక్యతైనా నాయకులు ఐక్యతకు కృషి చేయాలని కోరుతున్నాను.

అలంపురం ప్రముఖుని అరెస్టు

కర్నూలు, డిసెంబరు 19: నిజాం సంస్థాన కాంగ్రెస్ స్థానిక కార్యాలయం నుంచి ఈ దిగువ సమాచారం తెలిసింది. అలంపురం వాస్తవ్యుడు శ్రీ టి. చంద్రశేఖర రెడ్డిగారిని నిన్న పోలీసులు అరెస్టుచేసి, గుల్బర్గా తీసుకువెళ్లారు. నిజాం ప్రజాపోరాటానికి ఈ దిగువ విరాళాలు ముట్టాయి:—ఆళ్లగడ్డ తాలూకా సహాయక సంఘం పంపిన రూ 186/- బీరవోలు వంగల సుబ్బారెడ్డి, (190), నర్సూరు ఎర్రుల మాలె వెంకటరెడ్డి (200), కొణిదల పల్లపురెడ్డి రాంరెడ్డి (200), వివేకానందా ఆయిల్ మిల్స్ (116), మద్దిసుదర్శనం, ఆగిశెట్టి గరుడయ్య (316), ఆళ్లగడ్డ ఎర్రుల పెద్దముద్దలేటిరెడ్డి (25) బైసాని రామదాసు (21) ఉస్తాద్ వెంకటరత్నం (25) సి. ఎ. తిమ్మారెడ్డి (116) మద్దుమరి చిన్నతిమ్మారెడ్డి (200) ఉప్పలూరి శివరామయ్య (15) గార్లు పంపిన విరాళాలుకూడా ముట్టాయి.

కత్తులూ గొడ్డళ్ళూ నిజాంపట్టుకు పోతున్న ముస్లిం అరెస్టు

బెజవాడ, డిసెంబరు 8: గుంటూరు జిల్లా బోబులునాయుడుపాలెం కాపరస్తుడు ఇబ్రహీంసాహెబ్ 24 కత్తెలు, 63 కక్కులేని కొడవళ్ళు మాటలు కట్టుకొని నిజాంపోతూండగా స్పెషల్ డ్యూటీ హెడ్ కానిస్టేబులు దుర్గారావుగారు అరెస్టు చేశారు.

తాడేపల్లిగూడెంలో ప్రత్యేక పోలీసుశిక్షణ కేంద్రం

తాడేపల్లిగూడెం, డిసెంబరు 18: ఈ వూళ్లో ప్రత్యేక పోలీసు శిక్షణాకేంద్రం ఏర్పాటు చేశారు. రాష్ట్రపోలీసుశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ వి. సుబ్బరాయన్‌గారు నేడు ఈకేంద్ర ప్రారంభోత్సవం జరిపారు. సమారు వెయ్యిమందికి శిక్షణ ఇవ్వడానికి ఏర్పాట్లు జరిగాయి. విశాఖపట్నం, కాకినాడల నుంచి 425 మంది శిక్షణ పొందడానికి వచ్చారు. (స్వ. వి.)

బర్మాలోని ఆంధ్రుల కష్టసుఖాలు

విచారణకు రాయబారవర్గం ప్రయాణం

నెల్లిదపోలు, డిసెంబరు 19: బర్మాలోని ఆంధ్రుల కష్టసుఖాలు విచారించి, వారి అభివృద్ధికీ, శ్రేయస్సుకీ వలసిన ఏర్పాటులు విమయమై బర్మా ప్రభుత్వంతో సంప్రతించడానికి ఆంధ్రరాష్ట్ర హిందూమత వ్యవహారాల సంఘంవారొక రాయబార వర్గాన్ని పంపుతున్నారు. ఈ రాయబార వర్గానికి శ్రీ వేతిగెడ్డి గోవిందరెడ్డి గారు నాయకులు. వీరు బర్మా వెళ్లడానికి పాస్‌పోర్టులు వచ్చాయి. జనవరి ఆఖరులోగా ఈబృందం బర్మా చేరుతుంది.

ఆం. రా. మ. వ్య. సంఘంవారు భారత ప్రభుత్వ విదేశాంగ శాఖతో జరిపిన ఉత్తర ప్రత్యుత్తరాల ఫలితంగా భారత ప్రభుత్వం బర్మాలోని భారత కార్మికుల స్థితిగతుల పరిశీలనకు ఒక ప్రత్యేక కార్మికోద్యోగిని నియమించినట్లుకూడా గోవిందరెడ్డిగారు చెప్పారు. (స్వ. వి)

AIDS TO RECOVERY

కోలుకొనుటకు సహకారులు

భారతదేశమంతా-ఇళ్ళలోనూ ఆస్పత్రులలోను, మారబ్బరు పరికరములు. రోగులను స్వస్థపరచుటకు, రోగము మందికోటికొనుటకు, తోడ్పడుచున్నవి.

మంచిరకపు. అర్సు పైపరబ్బరుతో చేయబడి యాని నాణ్యమునకు, మన్నికకూ, పూచీ యీయబడినవి.

★

మావద్ద నున్నవి రబ్బర్ గుడ్డ — పేస్మీళ్ళ పీపాలు — మంచుగడ్డ నంచులు — గాలి పెట్టెలు — దిండ్లు — గాలి చుట్టలు — కవన్లు — వర్కర్ చేతితొడుగులు — వర్కర్ ఆప్రనులు — రబ్బరు బ్యూటింగులు వగైరా.

BENGAL WATERPROOF
CALCUTTA • NAGPUR
BOMBAY
★

హెడ్డాపీసు: 32, రిపేటర్‌రోడు, కలకత్తా.

బహిష్టు యే కారణంవల్ల 4, 5 వెలం నుంచీ గూడ ఆగిపోయినప్పటికీ, "రాజా ప్రవర్తక" మందు వాడితే, వెంటనే సులభంగా ప్రారంభమౌతుంది. విరపాయమైనది. ఖరీదు రు. 2-8-0 పోస్టేజి అ. 12 బు. సంతాన నిగ్రహానికి "గర్భబాధావతి" ఖరీదు రు 2/-బు. పోస్టేజి అ. 12 బు. ధాతుపుష్టికి, ఆకలికి, వరముల బలహీనతకు "విక్టరీ పిల్" వాడండి. బుడ్డి రు 2.0-0 పోస్టేజి అ.12బు.
Calcutta Ayurved Pharmacy, (A)
163-1, Cornwallis Street, Calcutta-6.

కాశ్మీర్ స్నో
స్త్రీ పురుషులకు
చాలముఖ్యమైనది.
నేడే వాడుడు.
Kashmir SNOW
A PRODUCT OF THE NATIONAL TRADING CO., BOMBAY 2.
డిస్ట్రిబ్యూటరులు:
కె. వి. నారాయణరావు అండ్ బ్రదర్సు, బెజవాడ.

చర్మవ్యాధుల నివారణకు శీఘ్ర చికిత్స

నిమనివారకమైన క్యూటికూర ఆయింటుమెంటు (Cuticura Ointment) చర్మ ఆరోగ్యమును శీఘ్రముగా చేకూర్చి చిల్లర చర్మవ్యాధులను పోగొట్టును. చర్మమును పరిశుభ్రముగా నుంచును.

కోతలకు
దెబ్బలకు
కురుపులకు

557

కూటికూర ఆయింట్‌మెంటు
CUTICURA OINTMENT

MADURA
LAKSHMI
READYMADE GARMENTS

కావలెను
మద్రాసు సిటీతోసహా అన్ని ఆంధ్రజిల్లాలకు రు. 10,000 పైగా పెట్టుబడి పెట్టగలవారు.
పేరొందిన మా
"లక్ష్మి" రెడీమేడ్
దుస్తులకు
జిల్లా అమ్మకపు ఏజెంట్లు కావలెను.
మరతులకు 31-12-47 లోగా వ్రాసి తెలిసికొనండి.
"LAKSHMI" READYMADE MFG CO., 234, Ramnad Road Madura.

స్వాతంత్ర్యమునకు జైహింద్
భీమాకు కెయిజరీ - హింద్

సేవయే ప్రధానలక్ష్యముగా
పెట్టుకొని సత్వరాభివృద్ధి
గాంచుచున్న కంపెని

కెయిజర్ - ఇ - హింద్ ఇన్‌స్యూరెన్సు
కంపెనీ లిమిటెడ్.
(హెడ్డాఫీసు : బొంబాయి)

మద్రాసు ఆఫీసు :-5, తంబుచెట్టివీధి, మద్రాసు.

జీవితము, అగ్ని, నౌక, మోటార్, (ప్రమాదములు)
భీమా వ్యాపారముచేయబడును.

ఆఫీసులు :
అలెప్పి, బెంగుళూరు, మెంగుళూరు, సేలం, విశాఖపట్టణము.

ఏజన్సీలు :
సిలోన్, దక్షిణయిండియా అంతటను.

సత్వరాభివృద్ధి గాంచుచున్న ఈ కంపెనీ తరపున పనిచేయుటకుగాని, దీనిలో భీమాచేయుటకు గాని మీకు లాభకరము.

ఎం. ఎస్. కృష్ణస్వామి, సెక్రటరి.
సి. పి. షా, బ్రాంచి మేనేజరు.

గిల్‌బర్ట్సు
అతిమూత్ర
నివారిణి

ప్రపంచ ప్రసిద్ధిచెందిన "Gilbert's Diabetes Cure" (జిల్బర్ట్సు డయాబెటిస్ క్యూర్) యిపుడు యిండియాలో దొరకును. అతిమూత్రవ్యాధికి యిది సిద్ధౌషధమని గొప్ప వైద్యశాస్త్రవేత్తలు అంగీకరించియున్నారు. మూత్రములో చక్కెరను చేరనీయక జబ్బు యెంత కఠినమైనదైన యెంత పురాణమైనదైనా, వెంటనే గుణపరచును ఇపుడే అమూల్యమైన యీ ఔషధమును ప్రారంభించి, దానివల్ల యోగ్యముగా ఆరోగ్యము, జీవితము పెంపొందుతో గమనించుడు. ఖరీదు సీసా రు 10/-లు. పక్షంరోజులకు పరిపోవును. పోస్టేజి వేరు ఇండియా అంతటను అమ్మబడును.

ఏజెంట్లు : అప్పా అండ్ కో., 286, చైనాబజారురోడ్, మదరాసు.

కోట్లకొలది భారతీయులకు గృహసౌకర్యము.

1939 సం॥ నుండి 1945 వరకు జరిగిన సంగ్రామ సమయములో భారతదేశములో గల్గిన మార్పులలో పట్టణాలలో స్థాపితమైన పారిశ్రామికాభివృద్ధి యొకటి. ఇందుమూలమున పల్లెలనుండి జనులు పట్టణాలలోజేరుటచే వాటి జనసంఖ్య ఎక్కువైనది. అయితే వారికి వసతి సౌకర్యములు చేకూర్చుటకు వీలు లేకపోయినది.

ఇప్పుడు, ప్రభుత్వమువారు, పారిశ్రామికాధిపతులు, ఇన్కాలపు గృహములను ఆరోగ్యదాయకమైన ప్రదేశములలో కట్టు ఆలోచనలను చేయుచున్నారు. ఈ కట్టు పనులకు ఉక్కు విశేషముగా ఉపయోగించబడును.



ముద్రాసు-ప్రభుత్వమువారు ప్రతిమొక్క పట్టణములో ఒక వంద విశిష్టమైన నమూనాల ఇండ్లను కట్టు ఏర్పాటు చేసినారు. ఇవి ప్రజల యొక్క సౌకర్యమునకు, ఆరోగ్యమునకు, తగినట్లు కట్టబడును.

ఈ "ప్రజా గృహముల" నిర్మాణములో కావలసిన కడ్డీలు, రూలాలు, రేకులు, ఇతర కట్టడపు సామానులకు ఉక్కు సామర్థ్యమును చేకూర్చును.

అందజేయబడిన అత్యావశ్యకమైన కనిష్ఠపరిమాణము 100 చ॥ అ॥
బొంబాయి 27 చ॥ అ॥
అహమ్మదాబాద్ 43 చ॥ అ॥
పాలాపూర్ 24 చ॥ అ॥
పథకములచే అందజేయబడిన కనిష్ఠ పరిమాణము, బొంబాయి, అహమ్మదాబాద్, పాలాపూర్‌లో నియమించబడిన ప్రమాణపోల్చిచూపులకు ఈ పట్టి దర్శకమైనదిగా నిలిచినది.

తాతా ఉక్కు
TATA STEEL

ప్లేట్లు, కమ్మీలు, రూలాలు, రేకులు, జాయిస్ట్ పైలింగ్, చక్రము, టయిర్, ఇరుసులు, హై కార్బన్ స్టీల్స్, స్పెషల్ అలాయ్ మరియు టూల్ స్టీల్స్, వ్యావసాయిక పరికరములు.

ది తాతా ఐరన్ & స్టీల్ కంపెనీ, లిమిటెడ్. హెడ్ సేల్స్ ఆఫీసు: 102 ఎ, నేతాజీసుభాష్ రోడ్డు, కలకత్తా.

Glaxo

గ్లాక్సో శిశువులకు పుష్టినిచ్చును



నాపలేనే!

ఇండియా, పాకిస్తాన్‌కు సోల్ ఏజంట్లు:
హెచ్. జె. ఫౌస్టర్ అండ్ కంపెని, లిమిటెడ్, బొంబాయి, కలకత్తా, మద్రాసు, లాహోరు.

ప్రైమా నూళ్లు

5,00,000 కండెలు — గట్టిదనమునకు, నమ్మకమునకు మెక్కువ పరీక్ష — 80 నెంబరు వరకు.

చేయబడి మధుర మిల్లు నూళ్లు వాటి నాణ్యతవలన శ్రేష్ఠమైనవిగా రుజువుచేయబడినవి.

మధుర మిల్లు కంపెనీ లిమిటెడ్.

మిల్లులు
మధుర, ట్యూటికొరిన్, అంబాసముద్రము

మేము సప్లయి చేయునవి
నేత, అల్లిక ఫ్యాక్టరీలకు అన్నిరకముల గ్రే యారన్సు.
మేము నేత నేయము.

మా ప్రత్యేకతలు:
ఒంటినూలు - జంట నూళ్లు - చీజ్ యారన్సు
వడుగునూలు - కోఆయారన్ - కార్డుయారన్
కోంబ్డుయారన్సు - వగైరా.

మేనేజర్సు:
మెసర్సు వీ. అండ్ ఎఫ్. హార్వే లిమిటెడ్,
మధుర.

ప్రస్తుతము నూలు పంపకము కంట్రోలు చేయబడినది. నూలు అవసరములకు వినియోగదారులు లేదా సంస్థానములోని చెస్టయిల్ కంట్రోలు అధికారులకు దరఖాస్తు పెట్టుకొనవలెను.

"మీ దంతవైద్యుని చూడండి
మీ దంతములగురించి తెలిసికొనండి"

మీ దంత వైద్యుని చూడండి, మీదంతములగురించి తెలిసికొనండి. నీం టూత్ పేస్టు వాడినతరువాత కలుగు హాయిదనమును గమనించండి. నీం టూత్ పేస్టుయొక్క గుణమునకు అది అందరికి ఆదరణపాత్రమైనది. మంచి దంతవైద్యుడు మంచి టూత్ పేస్టు దండగకాదు. దంతవైద్యులకు యిచ్చేడబ్బు ఆదా చేసుకోవడం, టూత్ పేస్టు ఖర్చు తగ్గించడం, పోడిమిలో చేరడు. దంతముల రక్షణకు, నీం టూత్ పేస్టు శ్రేష్ఠమైనది.



Neem
"నీం"
వేపవ్రేళ్ల గుణములు కలిగిన టూత్ పేస్టు యిది యొక్కటే.
Calcutta Chemical.

COPYRIGHT, CALCUTTA CHEMICAL J.H.2

రాష్ట్రాలలో సంస్థానాల కలయిక సమస్య

హరిజన్‌లో గాంధిజీ వ్యాసం

"రాష్ట్రాలలో సంస్థానాల కలయిక" అన్న శీర్షికను గాంధీమహాత్ముడు నేటి హరిజన్‌లో ఇలా వ్రాశాడు.

డెక్కన్ యూనియన్‌లోని కొన్ని సంస్థానాల ప్రజలు తమ సంస్థానాలలో నరేంద్రుల పరిపాలన అంతరించాలనీ, తాము పొరుగున ఉన్న రాష్ట్రాలలో లీనమై పోవాలనీ, గాఢంగా వాంఛిస్తున్నట్లు తెలియవచ్చింది.

సంఘమును, సమాజమును అహింసఅనే పునాదిమీద నిర్మించుకొని రావాలంటే, మనం ఎదుటివాడికి, అతడు ఎంత దుర్మార్గుడైనప్పటికీ, తొందరపడి హానిచేయకూడదు. నిజానికి దుష్టుడి విషయంలో ప్రత్యపకారం అనవసరం. ఎందుచేతనంటే తన ప్రవర్తనను సరిదిద్దుకోకుండా గుడ్డిగా దుర్మార్గాన పడిపోతున్నవారికి, ఆత్మవినాశం తుట్టతుదకు ఎలాగూ తథ్యమే అవుతుంది. పాపం పండడానికి ఆట్టేకాలం పట్టదు. అందుచేత నే కాంగ్రెసు మొదట్నుంచీ సంస్థానాధిపతులను సంహరించేయడానికి గాక నరేంద్రుల పరిపాలనను సవరించడానికి పాటుపడుతూ వచ్చింది. ప్రజలకు ధర్మకర్తలుగానూ, సేవకులుగా నూవుండి నరేంద్రులు తమ పరిపాలనా ధర్మమును నిర్వర్తించవలెనని కాంగ్రెసు ఉద్బోధిస్తూ వచ్చింది. ఈ విధానాన్నే అనుసరించి కాంగ్రెసు అనేక సంస్థానాలను ఇండియన్ యూనియన్‌లో చేర్పించింది. నరేంద్రులపరిపాలనను తుదముట్టించి సంస్థానాలను పొరుగున ఉన్న రాష్ట్రాలలో లీనం చెయ్యడమే పరమావధిగా కాంగ్రెసు పెట్టుకోలేదు. కాబట్టి సంస్థానాలు రెండు పరిస్థితులలో మాత్రమే రాష్ట్రాలలో కలవడానికి అవకాశం ఉన్నది. ఒకటి; సంస్థానాధిపతి చండశాసనుడై అతడు తన ప్రవర్తనను సవరించుకోడం సంభవంకాదని తేలిపోతే; లేదా, ప్రజలు సంస్థానాధిపతికూడా పొరుగునఉన్న రాష్ట్రాలలో చేరాలని స్వచ్ఛందంగా వాంఛిస్తే. సంస్థానాధిపతులలో అత్యధిక సంఖ్యాకులు తమంతట తాము రాష్ట్రాలలో కలవడానికి అంగీకరిస్తేనేగాని, అసలు ఏ సంస్థానాన్నీ కలుపుకోరాదని కొంతమంది వాదిస్తున్నారు. ఈ వాదంతో నేను ఏకీభవించను. అనాదినుంచి దుష్పరిపాలన సాగిస్తున్న సంస్థానాధిపతులను వెన్వెంటనే అరికట్టక తప్పదు. రాష్ట్రాలలో కలవడానికి సుముఖత చూపుతున్న సంస్థానాధిపతులను, మిగతావారు అంగీకరించేవరకూ వేచుకొని ఉండవలసిందనడం కూడా భావ్యంకాదు. కాబట్టి ప్రతిసంస్థానం విషయాన్ని కేంద్ర ప్రభుత్వం విడివిడిగా పరిశీలించి దేని విషయంలో ఏమి చెయ్యవలసిందీ ఆయాసంస్థానాల వ్యక్తిగత పరిస్థితులను బట్టి నిర్ణయించవలసి ఉంటుంది.

నిరశనవ్రత ప్రాధాన్యం

'హరిజన్'లో గాంధిజీ సమాధానం

అహమ్మదాబాద్, డిసెంబరు 21: "ప్రశ్నావళి" అనే శీర్షిక కింద ఈ వారం 'హరిజన్' పత్రికలో గాంధీజీ ఇలా వ్రాస్తున్నారు:

ప్రశ్న: అతి క్లిష్టమైన పరిస్థితులు ఏర్పడినప్పుడు గాంధీజీ ఉపవసించడానికి కారణం ఏమిటి? ఈ విధంగా చేసినందువల్ల భారత ప్రజాజీవితంలో ఏఫలితం ఏర్పడుతుంది?

సమాధానం: ఇదే ప్రశ్నను కొందరు అడిగివున్నారు. కాని, సరిగా ఈ మాటలలో మాత్రం కాదు. దీనికి సమాధానం ఇవ్వడం సులువైనపనే. అహింసా విధానాన్నే అనుసరించే వ్యక్తికి నిరశన వ్రతమన్నది అతడి అస్త్ర సంపదలో ఆఖరు ఆయుధం. మానవమాత్రుడు చేయగలిగిన కృషి అంతా విఫలమైన తర్వాత, అహింసా వ్రతావలంబి అయిన వ్యక్తి కడపటి ఆయుధంగా నిరశన వ్రతాన్ని ప్రయోగిస్తాడు. ఇది ధ్యానశక్తిని ఇనుమడింప చేస్తుంది. నిరాహారదీక్ష బూనడం ఆధ్యాత్మిక సంబంధమైనచర్య; అందుల్లదాన్ని భగవంతుడికే సంబోధించవలసి వుంటుంది.

ప్రజాజీవితంమీద దీని ప్రభావం ఏమిటంటే: నిరాహారదీక్షకు ఉపక్రమించిన వ్యక్తి, తమకు తెలిసిన వాడు, పరిచితుడు అయితే, నిద్రాణమైవున్న ప్రజల అంతరాత్మ నిద్రమేలుకొంటుంది. తమకు ఆత్మీయుడైన వ్యక్తి ప్రాణాలను కాపాడడానికి ప్రజలు అపోహా జనితమైన సానుభూతితో ప్రయత్నించే ప్రమాదంకూడా లేకపోలేదు. ఐతే నిరాహారదీక్ష బట్టుడైన వ్యక్తి ప్రమాదాన్ని ఎదుర్కొనక తప్పదు. తాను చేస్తున్నపని సరియైనదేనని ఆత్మవిశ్వాసం ఏర్పడిన తర్వాత, తన సంకల్పాన్ని సడలించకూడదు. ఇందువల్ల పరిస్థితిని సర్వసమగ్రంగా పర్యాలోచన చేసే అవకాశం లభ్యమవుతుంది. ఇలాంటి నిరశన వ్రతాన్ని అంతర్వాణి ఆదేశానుసారం సాగించడం జరుగుతుంది. అనవసర కాలవిలంబనం తొలగుతుంది."

ఇదివరకు కంటె యెక్కువ దీక్షతో నూలు వడుకవలెను

గాంధిమహాత్మునిహరిజనవ్యాసము

అహమ్మదాబాద్, డిసెంబరు 21: ఇదివరకుకంటె యెక్కువ దీక్షతో, ఎక్కువ తెలివి తేటలతో రాట్నముపై నూలు తీయవలసరమని యుద్బోధించుచు నేటి హరిజన్‌పత్రికలో గాంధిమహాత్ము డిట్లు వ్రాయుచున్నాడు:—

"ఒకవిలేఖరి నాకిట్లు వ్రాసెను: "నేను, నా కుటుంబములోని వారు క్రమము తప్పకుండా రాట్నముపై నూలు తీయుచుంటిమి. ఆ నూలును నేసికొనుచుంటిమి. ఇప్పుడు మనకు స్వాతంత్ర్యము చేకూరినది గనుక మేము నూలు వడకవలెనని, ఖద్దరు ధరింపవలెనని యింకను మీరు వాదించెదరా?"

ఇది వింత ప్రశ్న. ఐనప్పటికి అది అనేకుల చిత్తవృత్తిని ప్రతిబింబించు చున్నది. ఇట్టివారు కేవలము యంత్రముల మాదిరిగా, స్వాతంత్ర్యసిద్ధికి ఒక సాధనముగా రాట్నచక్రమును, ఖద్దరును చేపట్టిరనుట స్పష్టము. స్వాతంత్ర్యమన కేవలము విదేశీయుల ఆధిపత్యము తొలగుట మాత్రమే కాదని ఈ మిత్రులు మరచుచున్నారు. ఖద్దరు అహింసపై ఆధారపడు ఒక జీవితపద్ధతికి చిహ్నముగానున్నది. ఇదివరలో గూడ అదియిట్టి చిహ్నముగా నుండెను. ఇప్పుడు ఖద్దరు దాదాపు అదృశ్యమైనది. అహింస నందులోనికైనను లేకుండా బోయినది. ఇందువల్ల యేమి తెలియుచున్నది? ఇన్ని సంవత్సరములనుండి మనము ఖద్దరు పరమార్థమును గ్రహించి యుండలేదని తెలియుచున్నది. ఇది నా అభిప్రాయము ఇందువల్ల సోదరుడు సోదరునితో కలహించుట, సర్వత్ర న్యాయవిరుద్ధ కార్యములు ప్రబలుట తటస్థించినది. గ్రామములయందలి ప్రజాబాహుళ్యము అప్రయత్నముగా స్వాతంత్ర్యమును అనుభవింపవలసినయెడల రాట్నముపై నూలుతీయుట, ఆనూలును నేసి ఖద్దరు తయారుచేయుట యిదివరకు కంటె యెక్కువ ముఖ్యమని నేను నిస్సందేహముగా చెప్పగలను. అది భూలోక స్వర్గముగా నుండును. ఖద్దరుద్వారా మనమేమి సాధింప బ్రయత్నించుచున్నాము? విద్యుచ్ఛక్తితో నడుపబడు యంత్రములు మానవునిపై నెరపుచున్న ఆధిపత్యమునకు బదులు మానవుని ఆధిపత్యమును స్థాపింప మనము ప్రయత్నించుచున్నాము. ఇప్పుడున్న అన్యాయమగు అసమానత్వమునకు బదులు స్త్రీ పురుషు లందరికి సమానత్వము చేకూర్చుటకు మనము ప్రయత్నించుచున్నాము. పెట్టుబడిదారులు అహంకరించి కార్మికులపై పొందుచున్న విజయమునకు బదులు పెట్టుబడిదారులు కార్మికులకు దాసులుగా నుండునట్లు చేయుటకై మనము కృషిచేయుచున్నాము. కనుక, భారతదేశములో గత 30 సంవత్సరములనుండి జరిగిన కృషియంతయు మనలను ఉచ్ఛస్థితినుండి హీనస్థితికి గొంపోవునదైయున్న తప్ప రాట్నముపై నూలు వడుకుటను, దానియందిమిడియున్న అర్థంతోసహా యిదివరకుకంటె యెక్కువ దీక్షగా, ఇదివరకుకంటె యెక్కువ తెలివి తేటలతో సాగించుట అందరి కర్తవ్యమై యున్నది. అ. ప్రే.

సైనికులకు ఉత్తమ శిక్షణ అవశ్యకత

ఇండియా ప్రభుత్వ కృత నిశ్చయము

న్యూఢిల్లీ, డిసెంబరు 20: 'మంచిశిక్షణము లేనిదియే సైన్యసమర్థమైనదిగా నుండజాలదు. ఇట్టి మంచి శిక్షణమున కవసరమైన బోధకులను, యంత్రపరికరములను మున్నగువానిని తెప్పించుటలో వీలైన సహాయమంతయుచేయ ఇండియాప్రభుత్వము కృతనిశ్చయమై యున్నది.' అని ఢేరాడూన్ సైనికకళాశాలలో నుతీర్గుతై వెళ్లిపోవుచున్న 'కెడెట్ల'నుద్దేశించి భారతదేశ రక్షణశాఖామంత్రి సర్దార్ బలదేవ్ సింగు గారు చెప్పిరి.

"భారతసైన్యము కడుశీఘ్రముగా జాతీయము గావింపబడుచున్నది. ఇదివరకు కంటె గొప్ప భాగ్యతను యిప్పుడు మీరు తలదాల్చవలసియున్నారు. పరరాజ్యములు భారతదేశముపై కన్నువేయుటను ఏ భారతీయుడు సహింపజాలడు. ఇప్పుడు నేను స్వతంత్రభారతములో గ్రుంగులనుండి విడివడిన భారతీయుడనుగా మాట్లాడుచున్నాను. మహత్తరమైన త్యాగములుచేసి మన మీ స్వాతంత్ర్యము సంపాదించుకొంటిమి. మీరు మన జాతి నిర్మాతలు. భారతపతాక ఉన్నతముగా నెగురునట్లు చూచుట మీ ప్రధాన కర్తవ్యము, అని సర్దార్ బలదేవ్ సింగు రద్బోధించిరి. రాజకీయముల కతీతముగా నుండవలెనని, ప్రభుత్వమునకు విధేయులై యుండవలెనని శ్రీ బలదేవ్ సింగుగారు కెడెట్ల నుద్బోధించిరి.

కరాచీలో దౌర్జన్యంగా భవనాల ఆక్రమణ

పిల్లల చదువుసంధ్యలకు స్వస్తి

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

కరాచీ, డిసెంబరు 18: ఇక్కడ దౌర్జన్యంచేసి భవనాలను ఆక్రమించుకోవడం యథాప్రకారంగా సాగుతునే వున్నది. స్థానిక ఆర్యసమాజ మందిరాన్నీ, వ్యాయామశాలను ఇటీవల ఇదేవిధంగా శరణార్థులు ఆక్రమించారు. తాళాలు పగలగొట్టిలోపల ప్రవేశించి, ఈ భవనాలలో శరణార్థులు ప్రస్తుతం వుంటున్నారు. అధికారులకు ఆధిక్షేపణ తెలిపినా ప్రయోజనం లేకపోతున్నది. ముస్లిం శరణార్థులు ఇదేవిధంగా అనేక పాఠశాలలనుకూడా ఆక్రమించారు. కొన్ని భవనాలను ప్రభుత్వమే వశపరుచుకుంటున్నది దీనిఫలితంగా ఈనగరంలో పాఠశాల లన్నిటినీ మూసివేయవలసి వచ్చింది. గత నాల్గుమాసాలనుంచీ పిల్లలకు చదువుసంధ్యలే లేవు.

ప్రతి గ్రామానికి ఒక పశువుల శాల

ప్రభుత్వ పంచవర్ష ప్రణాళిక

మదరాసు, డిశెంబర్ 20: "ప్రతిగ్రామానికి ఒక పశువులశాల స్థాపించుటకు పంచవర్ష ప్రణాళిక నొకదానిని తలపెట్టియున్నట్లును, ప్రస్తుతానికిమాత్రం ప్రతి జిల్లాకొక పశుగణాభివృద్ధి శాలను స్థాపింప ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనియు యీ విషయంలో ప్రజలుతోడ్పడి ప్రభుత్వంవారి ప్రయత్నము జయప్రదమగునట్లు చేయవలె ననియు వ్యవసాయమంత్రి శ్రీ కే. మాధవమీనన్ గారు యీ దినం సౌందర్యమహాలులో చెన్నరాష్ట్రీయ పశుగణాభివృద్ధి మహాసభ ప్రారంభోత్సవం జరుపుతూ చెప్పిరి. శ్రీమతి రుక్మిణీదేవిగారు మహాసభకు అధ్యక్షత వహించిరి.

శ్రీ ఏ. నారాయణస్వామిగారు ఆహ్వాన సంఘాధ్యక్షుడు మంత్రిగారికి స్వాగతం తెలుపుతూ దేశంయొక్క ఆర్థికాభివృద్ధికి పశుగణాభివృద్ధి ఎంత ముఖ్యమో విశదపరచి గోవధను నివారించుటకు శాసనంచేయుట అవసరమనిరి.

ప్రభుత్వంవారు పశుగణాభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవలసిందనీ, గోవధ నిషేధించవలెనని, పాలపిండి దినుసుతి ఆపవలెనని తీర్మానాలు గావింపబడిన తర్వాత సభదసమాప్తమైనది.

జాతీయ సంపదభివృద్ధి

భారతమంత్రి గాడ్గిల్ అభిప్రాయం

ఉదకమండలం, డిసెంబరు 20: భూమికి నీరు, పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి, సర్వజనులకు వృత్తి ఉద్యోగాలు ఇచ్చుటకు భారత ప్రభుత్వం ప్రణాళిక లేర్పరుచు చున్నదనీ, అవి సిద్ధించినప్పుడు భారతదేశం అహోరం విషయంలో స్వయంసమృద్ధం కాగలదనీ భారతప్రభుత్వపు పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి యన్. వి. గాడ్గిల్ గారు నిన్న వి. ఐ. మునిస్వామి పిళ్ళైగారిచ్చిన విందులో చెప్పిరి.

గాడ్గిల్ గారు మద్రాసుమంత్రి భక్తవత్సలంగారితో కలిసి పైకారావర్క్సు, సింగారా పవర్‌హౌస్‌లను దర్శించిరి.

దేశంలో దారిద్ర్యం నిర్మూలించడం మొదలు దేశరక్షణవరకూ అన్ని బాధ్యతలనూ భారతప్రభుత్వంపై నిరుకొన్నదని చెప్పిరి.

ఎల్. ఐ. ఎం. సభ

17 వ చెన్నరాష్ట్ర ఎల్. ఐ. ఎం. వైద్యుల సభ జనవరి 2, 3 తేదీలందు బళ్లారిలో జరుగును గౌ॥ శ్రీ ఎ. బి. షెట్టిగారు సభప్రారంభింతురు. డా॥ వై. సూర్యనారాయణరావు గారు, అధ్యక్షత వహింతురు. డా॥ సి. ద్వారకనాథు గారు శస్త్రశాఖ అధ్యక్షతవహింతురు. 3, 4 తేదీలందు తుంగభద్రప్రాజక్టు యాత్రయుండును.

అఖిల భారత హార్డుకోర్టు టెన్నిస్ పందెములు

మదరాసు, డిశెంబరు 21: అఖిలభారత హార్డుకోర్టు టెన్నిస్ పందెములు జనవరి 2 వ తేదీనుండి ఎగ్మూరులోయుండే కార్పొరేషను టెన్నిస్ స్టేడియంలో ప్రారంభిమగును. టెన్నిస్ యోధులనుండి రికార్డు దరఖాస్తులు మొత్తం 202 అందియున్నవి.

మోటారులు

సైన్యముయొక్క మోటారుబండ్లు తిరిగి అమ్ముటగాని కొనుటగాని జిల్లాకలక్టరులు లేక పోలీసు కమిషనరు అనుమతి కేనిది చేయరాదని ప్రభుత్వంవారు మోటారు కంట్రోలు ఆర్డరు ప్రకారం ప్రకటించిరి.

అపరిశుద్ధ ఆహారము

మొదట ఆరోగ్యంమీద పూర్తిగా చెడు ఫలితాన్నిస్తుంది. తర్వాత మిగతా బాధలన్నీ కలుగుతాయి. అన్నింటికన్నా లివరుకే ఎక్కువ చెడుపుకలుగుతుంది. అప్పుడప్పుడు లివర్జెక్ పుచ్చుకుంటూ వుంటే జీర్ణించిన టాక్సిన్‌నుం లివర్ నుండి తొలగించి రక్తమును పరిశుభ్రపరచును.

బిస్కట్ రంగ్రములనుండి సమాచారము ..... నెం. 4



ఆధునిక దినములలో బిస్కట్

'బిస్' అనగా రెండుసార్లు. 'కట్' అనగా వేయించుట. దీనిని తయారు చేయడం మామూలుగా వేయించడం కంటె విశిష్టమైన పద్ధతి. నిర్దిష్ట పరిస్థితులలో, మెషినరీ ద్వారా నుప్రాసెస్ ద్వారాను తయారుచేయబడును. ఆక్మే ప్రతి విషయములోను నిర్దుష్టమైనది.

Acme BISCUITS

ఆక్మే స్పెషల్, నైస్, మేరీ, కస్టర్డు క్రీం, క్రీం క్రేకరు, సాల్టిష్, పెటిట్ బురే, పింగర్ క్రీం, జింజర్ నట్, ఆరోరూట్ వావర్, టిన్ ఆరోరూట్, కిండర్ గార్టన్.

ఆక్మే బిస్కట్

మోడి బిస్కట్ కంపెనీ, మోడినగర్ యు. పి.

మద్రాసు రాష్ట్రమునకు సోల్ డిస్ట్రిబ్యూటరులు:
మెసర్సు. కాగ్ అండ్ కో., 2 తంబుచెట్టివీధి, జి. టి. మద్రాసు.

లోకల్ ఏజంట్లు:
మెసర్సు. శ్రీరామకృష్ణా అండ్ కో., పోస్టుబాక్సు నెం. 33, కాకినాడ.
మెసర్సు. పారమౌంట్ ఏజన్సీస్, గవర్నరుపేట, బెజవాడ.
మెసర్సు. పూరి మ్యూజిక్ హౌస్, గ్రాండ్‌రోడ్, పూరి.
మెసర్సు. బర్మా కన్‌స్ట్రక్షన్ ట్రేడింగు కో., జయవిల్లా, పుతూరు, తిరుచినాపల్లి.

ఇండియా ప్రభుత్వము

డిస్పోజల్సు

టెండరు నోటీసు.

మెంగళూరు పోర్టువద్ద వెస్టు వున్న ఇండియా ఢో (ధరంపాసా) కొని తీసుకొనిపోవుటకు డబుల్ కవర్లలో సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

పైన వ్రాయవలసినది :— ... టెండరు నెం RCM/2793/VAR/MW/15
ఆఖరు గడువు తేదీ :— ... 15-1-48 సాయంత్రము 4 గంటలు.
టెండరు బహిరంగముగా తెరచు తేది ... 16-1-48 ఉదయము 11 గంటలు.
అంగీకారమునకు ఆఖరు తెరచియుంచబడు తేది : 4-2-1948.

ధరావతు సొమ్ము : ... టెండరు విలువలో 10% తక్కువగాని సొమ్మును ఇంపీరియల్ బ్యాంకులో గాని, రిజర్వు బ్యాంకులో గాని, గవర్నమెంటు ట్రెజరీలో గాని రీజియనల్ కమిషనరు (డిస్పోజల్సు) మద్రాసువారి పేర, కట్టి, ఆ చలానా లేక రశీదు టెండరుతో గూడ జతపరుపవలెను.

ఫారము Con 117 లోని షరతుల ప్రకారము అమ్మకములు జరుగును. సదరు ఫారము అన్ని డిస్పోజల్సు ఆఫీసులలోను చూడవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) మద్రాసువారికి రెండు టెండరు ఫారముల సెట్టు 1-కి రు 5/-లు చొప్పున నగదు గాని, మనియార్డరు ద్వారాగాని చెల్లించి మొత్తముల సెట్టు, టెండరుదారులకు ఇన్‌స్పెక్షన్సు అమ్మకపు షరతులు వగైరాలుకలిగిన ఖాళీ టెండరు ఫారములు బడయవచ్చును. లేదా ఆఫీసుపనివేళలలో వచ్చి చూడవచ్చును. టెండరు రుసుము వాపసు యివ్వబడదు. టెండరు ఫారము ఒకరిది మరియొకరికి మార్చుకొనగూడదు.

ఈ ఆఫీసుకు దరఖాస్తుచేసి, స్థలమువద్ద స్టోరులను పరిశీలించుకొనుటకు పర్మిట్లు బడయవచ్చును. ఈ ఆఫీసులో శాంపిల్సు గూడ చూచుకొనవచ్చును.

రీజియనల్ కమిషనర్ (డిస్పోజల్సు) సదరన్ సర్కిల్,
యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగ్సు, ఎస్‌ప్లనేడ్, మదరాసు.

అస్మారకము

ఎస్. ఎన్. 'క్వేడా' 'QUEDA'

షిప్ మెంటు నుండి, 12 హెచ్. పి. హారిజాంటల్ విస్టెడీసెల్ యింజనులు మితముగా సప్లయి చేయబడును, వెంటనే రిజర్వుచేయుటకు సిద్ధముగా నున్నాము.

THE BRITISH & EASTERN ENGINEERING CO.,
Khaleeli Mansions, Mount Road, Madras. Grams : 'Briteast'

మదనకామేశ్వర తైలం

ఇది మేహములు, విక్కెత, నిస్తత్తువ, శుక్లస్వప్న అతిమూత్రము మొదలగువాటిని ఖండించి, మందిలిని మరియు వీర్యవృద్ధిత్వమును కలిగించుటలో అద్భుత మైనది. 2 డబ్బీలు రూపాయి.
20 తులముల డబ్బీ రు 2/- పోస్టేజి ప్రత్యేకము.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేవి (నెల్లూరుజిల్లా.

గారియీత గ్రంథకర్తగారి
మధుచూర్ణ
మధుమేహములతిమూత్రములకు.
రుతుచూర్ణ
రుతు వ్యాధులకు.
20 లోడెలకు. 5 రు. విజకేట్లు. 2-12-0

గారియీత గ్రంథకర్తగారి
దివ్యచూర్ణాలు
మొండివ్యాధులనుఖండించును

యోగి. యస్. వి. ఆచార్య.
సింగరాయకొండ, నెల్లూరు జిల్లా.

ఆంధ్ర దేశమునందు ముఖ్య నగరములలో ఏజంట్లు గలరు

మధురధ్వని

రేమన్డ్
వాల్వు ఆల్ వేవ్
రేడియో



మోడల్ F 16 D. A/C రూ. 340/-
కేవ్ వల్వులతో
మోడల్ F. 18 ఎస్ హెచ్ సూపర్ హెటరోడైన్ స్పీకర్ కాబ్యినెట్ కంట్రోల్ తోకూడి రూ. 75/- పోర్టేబిల్.
ప్లాట్ మిగ్ లిమిటెడ్
పి. బి. నెం. 194, బొంబాయి.
మద్రాసు బ్రాంచ్:
కాలేజ్ రోడ్, నార్త్ రోడ్, మద్రాసు.
ప్రతిచోటా దీని యిమ్మ స్థిరమైంది
ఏజెంట్లు కావలెను.

నోటీసు

ఎగుమతిదార్లకు 1947 వ సం॥పు 4 వ నెం. నోటీసు

ఎగుమతి దార్లకు 1947 సం॥పు 1 వ నెం. నోటీసును సవరణచేయుచు ఎగుమతిదార్లకు తెలియజేయున దేమనగా, ఇండియన్ యూనియన్‌లోని రేవులనుంచి జరుగు ఎగుమతులకు సంబంధించిన షిప్పింగ్ డాక్యుమెంట్లు విదేశీమారకము చేయుటకు అధికారముపొంది ఇండియన్ యూనియన్‌లో వున్న బ్యాంకు ఆఫీసులద్వారా వ్యవహరింపబడవలెను. పాకిస్థాన్ నుంచి జరుగు ఎగుమతుల షిప్పింగ్ డాక్యుమెంట్లు పాకిస్థాన్‌లో ఉండి విదేశీమారకము చేయుట కధికారము పొందిన బ్యాంకు ఆఫీసుద్వారా వ్యవహరింపబడవలెను. ఎగుమతి రేవులన్న అధినివేశములో గాక రెండవ అధినివేశములోనున్న బ్యాంకుల ద్వారా ఎగుమతిదార్లు షిప్పింగ్ డాక్యుమెంట్లు వ్యవహరించుట ఇక ఎంతమాత్రమును అనుమతింపబడరు. తకమక లేకుండుటకుగాను పాకిస్థాన్‌లోని రేవులలో ఉపయోగించుటకు కాబోతే G. R. P. 1, 2, ఫారంలు ప్రవేశపెట్టబడినవి. 1948 జనవరి 1 వ తేదీమొదలు పాకిస్థాన్ రేవుల ద్వారా షిప్పింగ్ డాక్యుమెంట్లు పోటీతోనైనను జి. ఆర్. పి. ఫారంలు చేర్చి పంపవలెను గాని ఇప్పటివలె జి. ఆర్. ఫారం చేర్చి పంపగూడదు.

2. సముద్రపు వెలుపలనున్న బ్యాంకులచే తెరువబడిన రూపాయి లెటర్స్ ఆఫ్ క్రెడిట్ క్రింద పెట్టబడిచేయబడిగాని నేరుగా సొమ్ము చెల్లుబడియైనగాని జరుగు ఎగుమతులకు కూడ ఈనిబంధన వర్తించును. ఎగుమతుల చెల్లుబడులకు ఈ పద్ధతు లవలంబించు విదేశుల కొనుగోలుదార్లకు రూపాయి లెటర్స్ ఆఫ్ క్రెడిట్, ఎగుమతి రేవున్న అధినివేశములోని బ్యాంకులద్వారా చేయవలెననియు, నేరుగా చేయు చెల్లుబడులు ఇదేవిధమున ఆ అధినివేశమందలి బ్యాంకుద్వారా చేయవలెననియు షిప్పర్సు తెలియజేయవలెను. 1948 జనవరి 1-వ తేదీనుంచి జరిగెడి షిప్ మెంట్లవిషయములో అంతకుపూర్వము రెండవఅధినివేశములోనున్న బ్యాంకుద్వారా తెరువబడిన లెటర్స్ ఆఫ్ క్రెడిట్ సందర్భమునగాని నేరుగా చేసిన చెల్లుబడుల సందర్భమునగాని అందుకు సంబంధించిన జి. ఆర్. లేదా జి. ఆర్. పి. ఫారము ప్రతి సంతకమునకు రిజర్వుబ్యాంకుకు దరఖాస్తుచేయవలెను. ఇది జరుగనిచో ఆ ఫారమునిగాక రెండవ అధినివేశపు పేరుండును గనుక కష్టమునువారు దానిని అంగీకరింప నిరాకరించ వచ్చును.

3. జి. ఆర్. పి. ఫారంక్రింద సరుకులు ఎగుమతిచేయుటకు రిజర్వుబ్యాంకుతో ఏర్పాట్లుచేసిన ఎగుమతిదార్లు, పాకిస్థాన్ నుండి చేయు ఎగుమతులకును, ఇండియానుండిచేయు ఎగుమతులకును వారు వేరు వేరు అకౌంట్లు తెరువవలెనని చెప్పివేయవలెను. అట్టి ఫారములు పాకిస్థానునుంచి ఎగుమతుల వలన కలుగు విదేశీమారకమును ఇండియాలో దిగుమతి చేయుటకై సరుకులను కొనుట కుపయోగించుటగాని ఇండియానుంచి ఎగుమతుల వలన కలుగు విదేశీమారకమును పాకిస్థానులో దిగుమతి చేయుటకు సరుకులను కొనుట కుపయోగించుటగాని అనుమతింపబడరు.

4. ఎగుమతిదార్లకు 1947 వ సం॥పు 1 వ నెం. నోటీసునందున్న ఇతర విషయములు మార్చబడలేదు.

మోహన్. డి. దేశాయి,
డెప్యూటీ కంట్రోలర్.
రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా, ఎక్స్ఛేంజి కంట్రోల్ డిపార్టుమెంటు, సెంట్రల్ ఆఫీసు,
బొంబాయి. 15-12-1947.

ఆంధ్రదేశ ఇతిహాస పరిశోధకమండలి రజతోత్సవ సన్నాహాలు

"శాతవాహను లెవరు?"

డా॥ చిలుకూరి నారాయణరావుగారి యుపన్యాసములు

రాజమండ్రి, డిసెంబరు 14: ఆంధ్రదేశ ఇతిహాస పరిశోధకమండలి కార్యదర్శి రాళ్ళబండి సుబ్బారావు ఎం. ఏ. గారిట్లు వ్రాయుచున్నారు:—

ఈ సంవత్సరముతో ఆంధ్రదేశ యితిహాస పరిశోధకమండలికి 25 ఏండ్లు నిండుచున్నవి. కాబట్టి వచ్చే 1948 సం॥ ఏప్రిల్ నెలలో యీ సంస్థకు రజతోత్సవములను జరుపవలసియున్నది. అందుకు ఉపక్రమణికగా ఈమండలి ప్రతి సాధ కౌన్యతొలయిన డా॥ చిలుకూరి నారాయణ రావుగారు యీనెల 8, 9, 10, 11 తేదీలలో యీమండలివారి శ్రీవిజయరామ గజపతిభవనములో తొల్లిటి ఆంధ్రుల చరిత్రమును గురించి నరుసగా నాలుగు ప్రతిష్ఠాపనోపన్యాసములు నిచ్చిరి.

మొదటి ఉపన్యాసములో శాతవాహను లెవరు? అను విషయమై చర్చించిరి. శాతవాహన శబ్దమునకు బృహత్కథ ననుసరించి ఏర్పడిన వ్యుత్పత్తిగాక, ఇంకా రెండు మూడు విధములైన వ్యుత్పత్తులను సూచించుచున్నారు. కాని అవి సరికావు "శకులు" అనేవారు ఒక ప్రత్యేక జాతివారు. వారు "శకులు" అనబడే జాతివారి పరిపాలనలోనుండి రాజ్యమునకు పట్టుగొమ్మలై పరిచేసిరి. నందుని రాజ్యమైన మురి అనే పేరు స్త్రీకి పుట్టిన కారణమే చంద్రగుప్తుడు. అతడు ఆంధ్రుడైన చాణక్యుడు అనబడే కౌటిల్యుని సహాయముతో తన తల్లి పేరుతో మౌర్య సామ్రాజ్యమును స్థాపించెను.

మౌర్య సామ్రాజ్యం అంతరించిన పిమ్మట, శకులు (సగులు) కొంతకాలం పరిపాలించిరి. కాణ్వులు వారిని పారదోలి వారుకూడా కొంతకాలము పాలించిరి.

అటుపిమ్మట వారి యనంతరము ఆంధ్రజాతీయుడైన శ్రీముఖుడు, సింధుడు, సిప్రకుడు, శిశుకుల్లు, వృషలుడు, గుహ్యకుడు), రాజ్యము సేలినట్లుగా పురాణములు చెప్పుచున్నవి. కొంతకాలానికి పదుబళకున్ను, వారి ప్రజలైన ఆంధ్రులకున్ను భేదమంతరించినది. రెండుజాతులవారున్నూ ఏకజాతిగానే వ్యవహరింపబడుచుండిరి. శాతవాహన పదములో "వాహన" అనేది బిరుదవాచకం. సాలాహన, నీలోదగు, మొదలయిన శబ్దములలో హన, వన పదములకు "వాహన" శబ్దం సంస్కృతీకరణం. ఇటువంటి వాహన పదాంతములైన మేఘవాహన, మయూరవాహన, నరవాహన అనే శబ్దములు రాజవంశముల పేళ్లుగా నిలచినవి, "శాతవాహన" అనే పేరు ఆంధ్రప్రాకృత శాసనములలో మాత్రము కన్పించుచున్నది.

రెండవ ఉపన్యాసములో డా॥ నారాయణరావుగారు శాలివాహన శకమునుగూర్చి యిట్లు చెప్పిరి.

శాలివాహన అనే పేరు శాతవాహన శబ్దభవమని అంటారు. శాతవాహన శకము అనే పేరు కన్నడ నాడు కన్పించదు. శకము అంటే శకులకు సంబంధించినదనుట. అది శకుల సంప్రదాయమునకు ఎట్లు ఎప్పుడు మడిపెట్టబడెనో తెలియదు. శకులను శకులుజయించి శకాబ్దములనే వ్యవహారము నాంధ్రదేశములో వర్తింపజేసిరి. శకాబ్దములనే వ్యవహారము కూడా క్రీ॥ శ॥ తొమ్మిదో శతాబ్దమువరకూ శాసనాలలో కనబడదు. శాలివాహన శకాబ్దములనే వ్యవహారప్రయోగము క్రీ॥ శ॥ 1400 వరకు కనబడదు. శాలివాహన శకారంభము క్రీ॥ శ॥ 78 అని చెప్పడానికి తగిన ఆధారాలు కానరావు. అట్లే శకాబ్దములున్నూ శాలివాహన శకాబ్దములున్నూ ఒక్కటే అని చెప్పడానికి తగిన ఆధారాలు కన్పించవు.

మూడో ఉపన్యాసంలో "తొల్లిటి ఆంధ్రులు" అనే విషయమునుగూర్చి యిట్లు ఉపన్యసించారు. ఆంధ్రులు పట్టి పురాణాలలో ఉన్నవి. మన్వన్తరాలలో ఈ పురాణములలోని పట్టిక ఇంచుమించు సంపూర్ణమైనది. అన్ని పురాణాలున్నూ 30 మంది ఆంధ్రరాజులు ఉన్నట్లుగా చెప్పుచున్నవి. కాని అందు పేర్లు ఏలినయున్నూ వారిలోలుగాని కానవచ్చుటలేదు. ఆంధ్రశర్మ, కర్ణాటక, మహారాష్ట్రిభాషలలోనికి వచ్చిన పురాణములకు మూలాధారముగా తీసికొని వాటిని శాసనములతోను నాణెములతోను సమన్వయించి ఒక నిర్ణయమునకు రావలెను. నేనిప్పుడు చేయుచున్నపని అదే.

నాలుగో ఉపన్యాసము తొల్లిటి ఆంధ్రరాజుల కాలములో బయలుదేరిన ప్రాకృత వాఙ్మయము గురించి యిట్లు చెప్పిరి. ఆంధ్రరాజుల కాలమునాటి ఆంధ్రులు ప్రాకృతభాషలు అదే పద్ధతిగా ధర్మగ్రంథములయిన త్రిపిటకముల భాషగా వలసి ప్రామాణిక భాషయై పారిభాషిక అనే పేరుపొందినది. పారిభాషిక వాఙ్మయము మతముగా నున్నది. హాలుని శాలివాహనగాథాసప్తశతిలోని గాథలు వ్రాసిన సుమారు 250 కవులపేళ్లు మనకు తెలియుచున్నవి. సూద్రకుని మృచ్ఛకటికమును వ్రాసినవాడు ప్రథమాంధ్రరాజయిన శ్రీముఖుడని అనుకొనుచున్నాను. ముద్రారాక్షసము ఆవర్గములో చేరినది. నేనుబంధ కావ్యకర్తయగు ప్రవరసేనుని పేరు సంస్కృతిలో ఉదహరింపబడినది. ఆంధ్రరాజుల కాలములో ప్రాకృత వాఙ్మయము గొప్పగా బయలుదేరెను. ఆంధ్రులు ప్రాకృతమునుబాగా చదువుచూవారు. విస్మృతిపైన నష్టమైన పూర్వప్రాకృత వాఙ్మయము ఉద్ధరించవలెను, అని చెప్పిరి.

భారత దేశంలో లీగు పునస్థాపన

ఆంధ్రముస్లిం ప్రముఖుల విమర్శ

గుంటూరు, డిసెంబరు 20: షేక్ గాలిబ్ సాహెబ్ ఇట్లు వ్రాస్తున్నారు: భారతదేశంలో మరల ముస్లిం లీగును స్థాపించడానికి నిర్ణయిస్తూ కరాచీలో ఇటీవల జరిగిన లీగుసభలో నిశ్చయించారు. చెన్నరాష్ట్ర ముస్లిం లీగు అధ్యక్షుడు మహమ్మద్ ఇస్మాయిల్ గారిని ఇందుకు కన్వీనరుగా నియమించారు. ఈ లీగు సమావేశం చెన్నపట్నంలోనే జరుగనున్నది. ఇది చాలా శోచనీయమైన సంగతి. భారతదేశంలోని ఇతర రాష్ట్రాల ముస్లిములెవరూ ఇందుకు సమ్మతించనందునే ఈ బాధ్యత ఈ రాష్ట్రంవారికి అప్పగించినట్లున్నది. నిజానికి ఇతరరాష్ట్రాలలోకంటే ఈ రాష్ట్రంలోనే హిందూముస్లిం సామరస్యం ఎక్కువగా వున్నది. అటువంటప్పుడు ఇక్కడి ముస్లింనాయకులు ఇందుకు ఒప్పుకోవడం చూస్తే ఇక్కడి ప్రశాంతతను భగ్నపరచడానికి వీరు ఉద్యుక్తులైనట్లు కనిపిస్తున్నది. ఇది చాలా గర్హించదగినది.

ఇందులో ఇంకొక రహస్యముకూడా ఉన్నట్లున్నది. భారతదేశంలోని ముస్లిములందరినీ నిజాం సంస్థానానికి పంచదానినిపాకిస్థాన్ రాష్ట్రంగా చేయాలని వారి ఉద్దేశమైనట్లుతోస్తున్నది.

ఇట్టి ప్రయత్నాలకు చెన్నరాష్ట్ర ముస్లిం నాయకులు, ఇస్మాయిల్ గారు లోబడ్డారు, పూనుకొనుట మంచిది కాదు. కీడిని ప్రజాప్రతినిధులనుటకు సిగ్గుగావున్నది. ముస్లిములు అన్నిచోట్లా సభలు చేసి వీరినాయకత్వంలో అవిశ్వాసం చెల్లడి స్తూతీర్మానాలు చేయాలని కోరుచున్నాను.

ఇనాయత్ అలీ ప్రకటన

నూజివీడు, డిసెంబరు 19: డాక్టరు హెచ్. ఎం. ఇనాయత్ అలీగారిల్లా వ్రాస్తున్నారు: పాకిస్థాన్ లీగర్లు చెలగాటం భారతదేశముస్లిములకు ప్రాణసంకటం అవుతుంది.

భారతదేశంలోని ఇతరరాష్ట్రాలలోనే కాక చెన్నరాష్ట్రంలోకూడా అనేకమంది ముస్లిములు ఇక లీగును రద్దుపరచి కాంగ్రెస్‌లో చేరాలని అభిప్రాయపడుచుండగా ఇస్మాయిల్ గారు తిరిగి లీగు స్థాపనకు పూనుకొనడం చిత్రంగావుంది. ఇప్పుడే భారతదేశంలోని ముస్లిములు పంచమాంగదళమని అనుమానించబడుతున్నారు. ఇస్మాయిల్ గారు ఈ అనుమానాన్ని నిరూపిస్తారు కాబోలు.

భారతదేశంలోని ముస్లిములకు ఇది తగదు. వారంతా బాబూనా అబుల్ కలాం ఆజాద్ నాయకత్వాన భారతీయులుగా వుండాలి.

సయ్యద్ ఫిరోజ్ ప్రకటన

కుప్పం, డిసెంబరు 19: ఈ తాలూకా కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ ఫిరోజ్ గారిల్లా వ్రాస్తున్నారు: ముస్లిం లీగువారు కరాచీలో చేసిన తీర్మానాలు చూశాను. భారతదేశంలో కలకాలంగా అన్నదమ్ములవలె వుంటున్న హిందూ ముస్లిములకు మనస్పర్థలు కలిగించి, కనీ వినీ ఎరుగని పోరాటం తెచ్చిపెట్టి, లక్షలకొలదీ కుటుంబాలు నాశనమయ్యేటట్లు చేసిన వారు ముస్లిం లీగువారే నన్నది సోదర ముస్లిములంతా గుర్తించాలి. ఈ కలతలనుంచి ప్రజలను రక్షించడానికే కాంగ్రెస్ పాకిస్థాన్ ఏర్పాటుకు ఒప్పుకొన్నది. ఇకనైనా దేశంలో సుఖంగా, ప్రశాంతవచ్చునని కొంటుంటే మళ్లీ లీగువారు ఎత్తులు ప్రారంభించారు. పాకిస్థాన్ ముస్లిములకూ భారతదేశ ముస్లిములకూ ఎట్టి సంబంధమూ లేదు. ముస్లిం సోదరులు ఇది గుర్తించి లీగర్ల ఎత్తులకు లోబడక, కాంగ్రెస్‌లో చేరి భారత ప్రభుత్వంలో భక్తి విశ్వాసాలు చెల్లడి చేయాలని కోరుకున్నాను.

గుంటూరు పట్టణంలో కాఫీ పాడుకొరత

గుంటూరు, డిసెంబరు 20: ఈపట్టణంలో కాఫీపొడరు దొరకుటలేదు గ్లాసుకాఫీ పొడరు వుంది. ప్లాంటర్సు కాఫీ ప్రాపగాండా, వారు మాత్రం తాము యిచ్చిన కేషన్ కార్డులకు 1 పా. చొప్పున ఇస్తున్నారు. కాని ప్రజలకు కావలసినంత కాఫీపొడరు లభించటంలేదు. (స్వ. వి.)

భూమి అమరకవిధాన సంస్కరణ

మద్రాసు రెవిన్యూమంత్రి రేడియో ప్రసంగం

చెన్నపురి, డిసెంబరు 31: ముందు ముందు ప్రభుత్వం తలపెట్టనున్న భూమి అమరక విధాన సంస్కరణలనుగురించి, ప్రస్తుతపు ఎస్టేట్ల భూమి శిస్తు రద్దింపు చిట్టును గురించి మద్రాసు రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకట్రావుగారు నిన్న సాయంకాలం ఆలిండియా రేడియో మద్రాసు కేంద్రంలో సంగ్రహంగా ఉపన్యసించినారు.

రైతు ఖామందుల సంఖ్య క్రమంగా హెచ్చుతున్నందువల్ల వారికి అసలు కర్షకులకూ మధ్య వ్యవహారాలు తెల్లుండవలెనో, పంటలలో ఎవరికెంత పాలుండవలెనో శాసనరీత్యా నిర్వచించి కర్షకులకు భూమిపై ఆక్రమణకు కనీసకాలప్రమాణాన్ని నిర్ణయించవలసిన అవసరం వచ్చిందనీ ముందు ప్రభుత్వం తలపెట్టిన అమరకవిధాన సంస్కరణకు ఇది ముఖ్యోద్దేశమనీ మంత్రి వెంకట్రావుగారు తెలియపర్చిరి. కర్షకులకు రైతు ఖామందుకు మధ్య వ్యవహారములను, పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి శ్రీ రాఘవేంద్రరావుగారు తయారుచేసిన నివేదికను ప్రభుత్వం పరిశీలించుచున్నదని తెలిపిరి. నివేదిక త్వరలో ప్రకటింపబడును.

ధాన్యోత్పత్తివృద్ధికి అనువుగా ఒక్కొక్క కర్షకుని సాగులో ఉండవలసిన కనీస ప్రమాణమైన భూమిని, సాగునిమిత్తంరైతు ఖామందు కలిగియుండదగు గరిష్ఠ ప్రమాణాన్నికూడా ప్రభుత్వం నిర్ణయించుటకు ఆలోచించుచున్నది.

సమష్టిసాగుకంటె పరాకార వ్యవసాయం మనదేశానికి అనువుగా వుంటుంది. కాని ప్రభుత్వం రెండువిధాలనూకూడా ప్రయోగించదలచింది.

ఎస్టేటుభూమిశిస్తు తగ్గింపు శాసనంవల్ల జమీందారీ రైతులలో నూరింట 95వంతుకు ఉపకారం కలుగుతుందని మంత్రిగారు చెప్పిరి.

జమీందారీలలో రైతులు చెల్లించుచున్న శిస్తులు పంటకు మించికూడాఅక్కడక్కడున్నవి. జమీందారీ విధానం మూలంగా సాగు పెంపొందలేదు. ఇరిగేషన్ పన్నులు మరమ్మతులు మిగిలిపోయినవి. జమీందారీలు రద్దయేలోగా వారిరైతులకు వెంటనే బాధా నివారణ కలిగించుటకుగాను ప్రభుత్వం ఈబిల్లును తెచ్చింది. కాని చాలమంది శాసనసభ్యుల కోరికను ప్రభుత్వం మన్నించి ధాన్యరూపేణా శిస్తులు చెల్లించు రైతులకు తగ్గింపు శిస్తుకూడా ధాన్యరూపంలో ఉండనిచ్చుటకు, మతాది ధర్మాదాయములపై ఆధారపడిన విద్యాది సంస్థల ఆదాయ లోపములను భర్తీ చేయుటకు ప్రభుత్వం అంగీకరించక తప్పలేదని మంత్రిగారు చెప్పిరి.

చెన్నరాష్ట్ర మోటారు రవాణా కార్మిక సభ

చెన్నపురి, డిసెంబర్ 21: చెన్నరాష్ట్ర మోటారురవాణా కార్మికసంఘపు ప్రతినిధులు నిన్న చెన్నపురిలో శ్రీ యం. సీతారామయ్యగారి అధ్యక్షతక్రింద సమావేశమై ఈక్రింది తీర్మానములను చర్చించిరి. (1) మోటారు రవాణాను, దానికి సంబంధించిన కార్యాలను ప్రభుత్వమే నడుపుట (2) పెట్రోల్ కేషన్ తగ్గింపు ఫలితముగా కార్మికులకు వచ్చినకష్టములు (3) బస్‌సర్వీసెస్‌లో, బస్సుల సంఖ్య తక్కువగా నున్నప్పుడుకూడా అదనంగా బస్సులను నడుపుటకు ప్రభుత్వంవారు అనుమతి నివ్వకుండుట. ప్రతినిధుల సమావేశ మింకనూ జరుగు నున్నది.

మద్రాసు రేడియో

బుధవారం, డిసెంబరు 24

మద్రాసు 2. ఉదయం 7-0 స్వాగతం 7-10 తెలుగులోవార్తలు 7-20 శిశ్రీగారు. 7-30 యస్. రామనాథన్ వీణ 8-0 ఇంగ్లీషులోవార్తలు 8-15 శిశ్రీగారు. 8-30 వి. చంద్ర. 9-0 ముగింపు.

మధ్యాహ్నం 12-30 అందుకూరి యస్. నారాయణశాస్త్రి ఫిడేలు 1-0 సంగీత కార్యక్రమం 1-30 ఇంగ్లీషులోవార్తలు. 2-0 గోటువాద్యం 2-5 తెలుగులోవార్తలు. 2-10 గోటువాద్యం 2-15 నాగపూడి శంకర్. 2-45 శిశ్రీగారు 3-0 ముగింపు.

సాయంకాలం 4-0 స్త్రీలకు (ఇంగ్లీషు) 4-30 ఇంగ్లీషుపాటలు 5-0 ముగింపు.

సా. 5-30 కె. వి. యస్. రావు. 6-0 ఇంగ్లీషులోవార్తలు. 6-10 పౌనిక ప్రకటనలు 6-20 మళయాళంలో వార్తలు 6-30 గ్రామస్థులకు సద్వుపదేశములు, సుగ్రీవ మైత్రి, పద్యపఠన. 7-15 తెలుగులో వార్తలు. 7-30 వి. శాంతి వీణ, 7-45తమిళ కార్యక్రమం 8-0 చిత్రమయ జగత్తు. ఓప్ ఇంటేనా—హాస్యరూపకం, హిస్టరీ షెడ్ వ్రాసినరాత్రి, స్వాప్నికచిత్రం. రసజ్ఞరంగం 8-30 చెన్నపట్నంలో గానకచేరీలు 9-0 ఇంగ్లీషులోవార్తలు. 9-15 మలేరియా—ఇంగ్లీషు ప్రసంగం 9-30 దేవపట్టిదాసులు. (మద్రాసు 1 లో వి. వి. సి. వారు) 9-40 శిశ్రీగారు. 9-45 చెన్నపట్నంలో గానకచేరీలు 10-0 ముగింపు.

ఒక గ్రామము అదృశ్యమైనది...

మలేరియా వ్యాధి సోకిన ప్రత్యక్ష ఫలితముగా గ్రామములు తుడిచి పెట్టుకొని పోయినట్లు ఈ దేశమున లిఖితపూర్వమగు నిదర్శనము లనేకమున్నవి.

ప్రతి కుటుంబమునుండి బలిని కైకొనును, మలేరియా ఒక గ్రామము మీదపడినప్పుడు, చాలమంది ప్రజలు ఆ మండలమును వదిలిపెట్టి వెళ్లిపోవుదురు. మలేరియా నాతవడకుండ నిలిచిపోయిన యేకొద్దిమందో, నిరాశజెంది నిస్పృహ ఆకలివల్ల మరణింతురు. ఇండ్లు కూలిపడిపోవును. పొలములు అడవులగును. తుదకు నక్కలుకూడ నిర్శబ్ద మరణచిహ్నములు కనిపెట్టి పారిపోవును. దోమకొద్ద ఆ ప్రదేశముకూడా నాశనమగును. నిర్విచారముగా తమగూడి ఆ విధ్వంస అరుపులు కేకలింతలు మటుమాయమగును.

అటువంటి భయంకరవ్యాధి దేశమున వ్యాపించినపుడు, జాతి సాంఘిక జీవనాభ్యుదయము తప్పక కుంటుపడును. ప్రతియేటా మలేరియా కనీసము 1,000,000 మరణములకు కారణమగుచున్నది. ఇంతే కాకుండ 100,000,000 మంది మలేరియా వ్యాధిపీడితులై, జీవశక్తిక్షీణులై, శారీరకముగాను మానసికముగాను అభివృద్ధిలేకయున్నారు. అందువల్ల ఈ మలేరియాప్రమాదము నరికట్టవలెను. 'పాలుడ్రిన్'తో అది సాధ్యమే యగును. ఇది అమోఘమైన ఆపూర్వచికిత్స. ఎందువల్లననగా, ఈ 'పాలుడ్రిన్' సేవించిన వ్యక్తి దోమకుట్టినప్పటికి మలేరియాక్రిములు శరీరంలో ప్రవేశింపజాలవు. దేశమంతటా 'పాలుడ్రిన్' వాడుకలో నున్నయెడల, మలేరియా అధికముగా తగ్గిపోవును. ఈ దేశములో ప్రతివారు 'పాలుడ్రిన్' సేవించుచున్న యెడల, మలేరియా భయము అంతరించిపోవును!

ధరలు: 100 బిళ్లలు రు. 3/- ఇంకను అమలులో నున్న చోట లోకల్, సేల్సుటాక్సులు అదనము.

'PALUDRINE'
Trade Mark
మలేరియా నివారించును!

ఇంపీరియల్ కెమికల్ ఇండస్ట్రీస్ (ఇండియా) లిమిటెడ్.
కలకత్తా, బొంబాయి, మద్రాసు, న్యూ ఢిల్లీ, కరాచీ, కాన్పూరు, కొచ్చిన్, రంగూన్, కొలంబో.

అమ్మకము

చేతితో నడుపబడు సాబిటిప్

యాంకర్ పంపులు, నుంచిరకము, అంతాగట్ పెట్టెలు, బ్రిటిష్ రకముగులవి స్టాకునుండి మితముగా వెంటనే సప్లయిచేయబడును. దిగుబడి, డ్యూటీనిమిత్తి గంటకు 450/800 గ్యాలనులు. నీటిపారుదలకు, యింటిపనులకు శ్రేష్ఠమైనవి. స్టీల్ జేస్ సేటు, రెండు ఆపరేటింగ్ హాండిల్సుతో సహా కంప్లీటు 2,000 కటిమద్రాసులో గోడవుక్ వస్తే, రు 200/ లు. పూర్తివివరములకు వ్రాసి తెలిసికొనవచ్చును.

THE BRITISH & EASTERN ENGINEERING CO.,
Khaleeli Mansions, Mount Road,
Madras. 2.

రివాల్వరులు 9 అంగుళ పొడవు 15 కొన్నుల తూకముకలిగి మిక్కిలి అందముగా చేయబడినవి. ఈ రివాల్వరులు అచ్చమైన అమెరికన్ రివాల్వరులతో సరితూగగలవని ప్రతివారికి తెలియును. 4 అంగుళ పరిమాణముగల 6 గుండ్లు కలిగిన ఆటోమాటిక్ రివాల్వింగు డిస్కునుకలిగియున్నవి. దాని భయంకరధ్వని ఎంత ధైర్యముగల దొంగలనైనా ఘాతుక మూగమలనైన పారద్రోలగలదు. ఆత్మరక్షణకు భద్రంకరమైన సాధనము.

నెం నెం. 777	రూ. 7
.. .. 888 (కొత్తరకము)	రూ. 8
.. .. 999 (ప్రత్యేక కొత్తరకము)	రూ. 9

ప్రతిదానిలోనూ గుళ్లు కలవు.

అదనపు గుళ్లు – 4 డజన్లు	రూ. 5
రివాల్వర్ లెదర్ బెల్టు 1 కి	రూ. 5
రివాల్వర్ నూనె సీసా 1 కి	రూ. 1

(తపాలా ఖర్చులు అదనము)

A. C. CORPORATION, SOUTERGANJ, CAWNPORE.

ప్రధాన శ్రీవైష్ణవులకు విలువగల దుర్గి మిడికళ్ళవాల్ బెజవాడ

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే.

బి. ఒ. పి. కి తక్కువరకము గాని తేయాకు, కందిపప్పు, మినప పప్పు పెసరపప్పు, శెనగపప్పు, సీకాయ, నప్లై చేయుటకు టెండరు

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే గ్రెయిన్ షాపులకు 1948-వ సం॥ జనవరి, ఫిబ్రవరి నెలలలో కందిపప్పు, మినప పప్పు, పెసరపప్పు, శెనగపప్పు, సీకాయ, తేయాకు సప్లయి చేయుటకు దిగువ చెప్పిన విధంగా సూపర్ స్క్రైబ్ చేసి, సీల్డు కవర్లలో విశిష్టిగా డెప్యుటీ పర్చేజింగ్ ఆఫీసర్ (గ్రెయిన్ షాప్సు) వారికి 9-1-1948 తేదీ సాయంత్రము 3 గంటలలోపుగా పంపవలెను.

కావలసిన మొత్తం సరకు క్రింద చూపబడినది

సరుకు	కావలసిన మొత్తము	చెల్లించవలసిన ధరావతు సొమ్ము	టెండరు కవరుమీద వ్రాయవలసినది
కందిపప్పు	400 టన్నులు	రు. 3,600/-	GS/OR/TD/MAS/V
మినప పప్పు	200 ,,	రు. 1,600/-	GS/OR/101/V.
పెసరపప్పు	100 ,,	రు. 900/-	GS/OR/247.
శెనగపప్పు	100 ,,	రు. 1,200/-	GS/OR/248/IV.
సీకాయ	100 ,,	రు. 1,300/-	GS/OR/252.
బి. ఒ. పి. కి తక్కువరకము గాని తేయాకు	1,40,000 పౌనులు	రు. 2,800/-	GS/OR/52/III.

పైన తెలిపిన వాటికంటె తక్కువమొత్తములకు పంపిన టెండర్లు గూడ విచారింపబడును. ఉత్పత్తి ప్రదేశములలో, సదరు సరకు ఉత్పత్తికి సంబంధించిన కొద్దిపాటి సప్లయి దారులనుండి టెండర్లు ముఖ్యముగా కోరబడుచున్నవి. కంట్రాక్టును సరిగా పూర్తిచేసి పంపుటకు వారికి పిలిచిన అన్ని హరుపాయములు చేయబడును.

ప్రతి సరుకుకు టెండర్లు విడి విడిగా నిర్దిష్టఫారములలో పంపవలెను. టెండరు ఫారం ఖరీదు రు. 1/- మరి పోస్టుమొత్తము మద్రాసు, పోస్టు కాంట్రాక్టరు యిచ్చినదే చేయబడ్డాక అండ్ కాషియర్ గారికి చెల్లించవలెను. టెండరు ఫారము ఖరీదు క్రింద పంపు మణిఆర్డరుగాని పోస్టల్ ఆర్డరుగాని, ఈ రైల్వే చీఫ్ స్టోర్స్ అండ్ కాషియర్ గారి అడ్రసుకు పంపవలెను.

టెండరు ఫారము ఖరీదు క్రింద చెల్లించిన పోస్టుపు చీఫ్ స్టోర్సు అండ్ కాషియరు గారిచే ఇవ్వబడే రసీదును గీసిన పంపకముగాను ఆఫీసులో చూపించి, సప్లయి నిబంధనలను మరియు నిబంధనలతో సహా టెండరు ఫారములను పొందవచ్చును. టెండరు ఫారము ఒకదానికి మరియొకటి మార్చుకొనరాదు. దానిఖరీదు వాపసు చేయబడదు.

మద్రాసు, 20-12-47

డిప్యూటి జనరల్ మేనేజరు,
(గ్రెయిన్ షాప్సు)

నవలలు-నాటకములు-కథలు-

నవల అనిన ఒకని జీవితమును రసవంతముగా వర్ణించునది. నాటకమనిన ఒకని జీవితమును చమత్కారముగా చూపించునది. కథ అనిన ఒకని జీవితమునందలి రమ్యమైన ఒకఘట్టమును విడమర్చి చెప్పునది. సరస్వతీ గ్రంథమండలివారి 45 నవలలు. 11 నాటకములు, 25 కథల పుస్తకములు ఇందుకు పేరుపడినవి.

అన్ని బుక్ షాపులలోదొరుకును. నరనవ్వతీవవర్ ప్రెస్, రాజమండ్రి

Edited, Printed & Published by S. Sambhu Prasad at the AndhraPatrika Press. No, 7. Thambu Chetty Staeet. G. T. Madras